ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 28, జూన్ 2025
16 పేజీలు



## ఇందిరమ్మ ఇళ్ల నిరుపేద లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందిస్తాం

మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

16వ పేజీలో...

- ఇసుక తవ్వకాల ప్రొసీడింగ్‌లో గందరగోళం
- కోర్టు తీర్పులను గౌరవించాలన్న జిల్లాకలెక్టర్
- యథేచ్ఛగా తీర్పుని ధిక్కరించినట్లేనా
- రూ.వందల కోట్ల శాండ్ వెలికితీతకు ఆర్డర్ ఎక్కడుంది
- అక్రమాలకు నీటిపారుదలవారే బాధ్యతవహించాల్సి వస్తుందా
- గిరిజన ఉపాధికి పెద్దపీట వేయాలని డిమాండ్లు
- కేవలం శ్రీమంతులే బాగుపడుతున్నారా
- గౌతమీ తీరంలో పర్యావరణం నాశనమవుతున్నదా



## తవ్వకాలకు తలుపులు తెరిచింది.. ఇరిగేషనే

2 లో..

చర్లప్రభాతవార్త : సీతమ్మసాగర్ ముంపులో పూడికతీతకూ పనిలో పనిగా అందులోని ఇసుకని చేజిక్కించుకునేందుకూ భద్రాద్రి జిల్లా కలెక్టర్ జారీచేసిన ప్రొసీడింగ్ వ్యవహారం గంటకో మలుపు తిరుగుతున్నది. కొద్దిరోజులుగా దీనిపై ప్రభాతవార్త అనేక వరుస కథనాలను అందిస్తున్న క్రమంలో మళ్ళీ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ముందుకి ఈ రభస చేరుతుండటం ఒక ఎత్తయితే.,అసలు ఆ కలెక్టర్ ఆర్డర్‌లో 7736674.5 క్యూబిక్ మీటర్ల శాండ్‌ని తవ్విపట్టుకుపోయేందుకు వెసులుబాటు ఉన్నట్లు కనిపిస్తున్నా.,ఇందులో ఓపెద్ద మెలిక కూడా ఉన్న విషయాన్ని ఎవ్వరూ గమనించడంలేదు.

### ట్రిబ్యునల్ ఆదేశాల్ని గోదాట్లో కలిపారు

ప్రత్యేకించి కాంట్రాక్టర్లు ఆపై అధికార యంత్రాంగం ఈ కాపీని పట్టుకుని వేళ్ళాడుతున్నారు. తద్వారా నదీమతల్లి తమ సొంతమైపోయినంతగా బిల్డప్పులిస్తున్నారు. కానీ కలెక్టర్ ప్రొసీడింగ్‌లో ఆయన చాలా షరతులు పెట్టి ఇంచక్కా సాంకేతికంగా ఇరుక్కోకుండా

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కేటాయించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్‌ల నిర్వహణ



16వ పేజీలో...

## చిన్నారులకు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



6వ పేజీలో...



## తవ్వకాలకు తలుపులు తెరిచింది ఇరిగేషనే

(మొదటి పేజీ తరువాయి..)

తప్పుకున్నారు. ముఖ్యంగా ఇదివరలో అనేకమార్లు చెప్పినట్లుగా ఇరిగేషన్ వారు భవిష్యత్తులో ఎన్జిటి ముందు తలదించుకునిలబడాల్సి రావచ్చు. ఎందుకంటే ఓఏ నెంబర్: 27/2023 లో ట్రిబ్యునల్ స్టే ఇచ్చిన విషయాన్ని పదేపదే గుర్తు చేస్తున్నాం. ఈ ఆర్డర్ నేరుగా నీటిపారుదల వారిమీదనే ఉన్నది. ఈ ప్రదేశంలో ఎలాంటి పనులూ చేయవద్దని ఆదేశించడమే కాకుండా గతంలో అడ్డగోలుగా సాగించిన సీతమ్మసాగర్ పనుల వల్ల రూ.53కోట్లకుపైగా పర్యావరణ వినాశనం సంభవించిందని పెనాలిటీ విధించిన సంగతుల్నీ రోజూ చెబుతున్నాం. అయినా ఏమాత్రం లెక్కలేకుండా ఇసుక తవ్వకాలకు కలెక్టర్ జారీచేసిన ప్రొసీడింగ్‌లో ఇదే ఇరిగేషన్ వారు తవ్వకాలకు తలుపులు బార్ల తెరిచిపెట్టి 5 రిఫరెన్స్‌లు ఇచ్చిపారేశారు. ఇక్కడే కీలకమైన అంశాలు చిక్కుకున్నాయి.

**ఎన్జిటి ఆదేశాలను గౌరవించండి : జిల్లా కలెక్టర్**

కలెక్టర్ ప్రొసీడింగ్ నెంబర్: 4124/శ్యాండ్/2012/1 తేది: 16.04.2025 ద్వారా ఇసుక తవ్వకాలకు జారీ కాబడిన ఆర్డర్ కాపీలో ఆయన మొత్తం 28 కండిషన్లు పెట్టారు. ఇందులో ప్రధానమైంది..చివరిదీ గమనిస్తే "ఈ ఇసుక తవ్వకాల విషయంలో తెలంగాణా మైనింగ్ డెవలెప్‌మెంట్ వారు ఖచ్చితంగా హైకోర్టు అలానే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి ఆదేశాలను గౌరవంతో (స్ఫూర్తిగా) అనుసరించాలి" అని చాలా స్పష్టంగా పొందుపరిచారు. అంటే అప్పటికే అమలులో ఉన్న ఎన్జిటి స్టే ఆర్డర్‌ని వీళ్ళు గౌరవించి తీరాలి కదా.తదనుగుణంగా ఈ సీతమ్మసాగర్ బ్యారేజ్ పరిసరాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ ఏవిధమైన ఇసుక తవ్వకాలు చేపట్టరాదు కదా. కానీ ఇదేమీ లెక్కచేయకుండా తెంపరితనంగా అటు ఇరిగేషన్ ఇటు మైనింగ్ శాఖలు న్యాయస్థానం తీర్పుల్ని గోదాట్లో కలిపేస్తుంటే ఇక ఈ వ్యవస్థపట్ల వారికి ఏపాటి బాధ్యత ఉన్నదో గ్రహించవచ్చు. అంటే తవ్వకాలకు ఇచ్చిన ఈ ప్రొసీడింగ్ సాంకేతికంగా పనికిరాదని కూడా అనుకోవచ్చుకదా. పైగా తవ్వకాల విషయంలో కూడా నిబంధనలను అతిక్రమించి గరిష్ఠంగా 10మీటర్ల లోతుదాకా భారీ మిషన్లు వినియోగిస్తున్నారట. పర్యావరణానికి ఇది పెనువిపత్తుని తెచ్చిపెట్టదా. ఎన్జిటి ఆదేశాలను అనుసరించాలని కలెక్టర్ చెప్పారంటే ఖచ్చితంగా తవ్వకాల్లో జాగ్రత్తవడమని పరోక్షంగా సూచించినట్లేగా. ఇసుక సేకరణకు మేం వ్యతిరేకంగా కాదు. దీనిద్వారా గిరిజన మహిళలకు ఉపాధి దక్కాలి. వారి కుటుంబాలు చల్లగా ఉండాలి. ఐతే ఇక్కడా అమాయక పేదలకు అన్యాయం జరుగుతున్నదనే ఆరోపణలున్నాయి.

బినామీ మస్టర్లు వేయడం, నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాల వినియోగం ఇలా ప్రతీదీ నిబంధనలకు పాతరేసిమరీ కోట్లు దండుకుంటున్నట్లు విమర్శలున్నాయి. చివరిగా ఇందులో ఓ కీలక కొసమెరుపు ఉన్నది. కలెక్టర్ పెట్టిన మొదటి షరతుని పరిశీలిస్తే "ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డెవలెప్‌మెంట్ వారు రూల్ 8 ఆఫ్ జిఒ నెంబర్: 3 తేది: 08.01.2015 ద్వారా సంబంధిత అధికార విభాగనుంచి విధిగా (షాల్ అబ్టైన్) పాలనా అనుమతులు తీసుకున్నాక మాత్రమే ముందుకు వెళ్ళాలని చెప్పారు. ఇక రెండవ షరతు చూస్తే తెలంగాణా మైనింగ్ వైస్‌ఛైర్మెన్ అండ్ ఎండి ఎవరైతే ఉన్నారో వారు స్థానిక ట్రైబల్ శ్యాండ్ సొసైటీ అగ్రిమెంట్స్‌లో ఎంటర్ కావాలని కూడా ఆదేశించారు. మరి ఈ తంతు పూర్తిచేశారా లేదా అనే విషయాలను ఆ శాఖాధిపతులే వెల్లడించాలి.


## ఆక్రమణకు గురవుతున్న బయ్యారం అడవులు


**పోడు పేరుతో రిజర్వ్ ఫారెస్ట్‌లో సాగు**

**మోనంలో ఫారెస్ట్ అధికారులు...?**

*బయ్యారం, ప్రభాత వార్త, జూన్ 27.*

మండలంలోని రిజర్వ్ ఫారెస్ట్ పోడు సాగుతో రోజు రోజుకు రిజర్వ్ ఫారెస్ట్ తరిగిపోతోంది. దీంతో పర్యావరణానికి పెను ముప్పుగా వాటిల్లుతుందని పలువురు పర్యావరణ





ప్రేమికులు ఆరోపిస్తున్నారు.ఒకప్పుడు బయ్యారం చుట్టుపక్కల దట్టమైన అడవి ప్రాంతం గుట్టలతో నిండి ఉండేది.దీనితో వర్షాలు ఈ ప్రాంతంలో సమృద్ధిగా వచ్చి పంటలు బాగా పండేవి.2005 సంవత్సరంలో పోడు పట్టాల చట్టం రావడంతో ఇదే అదునుగా భావించి రిజర్వ్ ఫారెస్ట్ లో కొంతమంది పోడు పేరుతో అటవీ ప్రాంతాన్ని క్లీన్ చేస్తున్నారు.అనంతర పరిణామాలలో సుమారుగా 2016 వరకు 9,000 మందికి పోడు సాగుదారులకు పోడు పట్టాలు గత ప్రభుత్వాలు మంజూరు చేయడం జరిగింది. నేటికీ పోడు పేరుతో గుట్టలపై ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ లో డోజర్ బండ్లతో అడవిని శుభ్రం చేసి సాగుకు ఆమోదయోగ్యంగా పలువురు మలుచుకుంటున్నారు.పోడు సాగు నియంత్రణకు అటవీ అధికారులు ట్రెంచ్ ఏర్పాటు చేసిన కానీ హద్దులు దాటి అటవీలోనికి ప్రవేశించి పోడు పేరుతో అడవి ప్రాంతాన్ని పలువురు తమ రాజకీయ అండదండలతో సాగు చేస్తున్నారు.పోడు పేరుతో ఏజెన్సీ గ్రామాలలో ఒక్కొక్క కుటుంబానికి 50 నుండి 60 ఎకరాలు ఉన్నదంటే ఒకసారి మనం ఇట్టే అర్థం చేసుకోవచ్చు.సాగు భూములు లేనివారు సాగు చేసుకుంటే తప్పేమి కాదు,కానీ దానికి విరుద్ధంగా అటవీ అధికారుల నిర్లక్ష్యంతో రిజర్వ్ ఫారెస్ట్ రోజురోజుకు తరిగిపోతుంది.అదేవిధంగా రిజర్వ్ ఫారెస్ట్ లో ట్రెంచ్ లు గుట్టల పైకి పరుగులు పెడుతూ ఉన్నాయి. ఒకసారి ఫారెస్ట్ అధికారులు రిజర్వ్ ఫారెస్ట్ హద్దుగా ట్రెంచ్ నిర్మాణం చేసినా, ట్రెంచ్ హద్దులు దాటి పోడు సాగు చేస్తున్నారు.అడవి పోడుగా మార్చే వారిని అడ్డుకోవలసిన ఫారెస్ట్ అధికారులు మీనామేషాలు లెక్కించడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలంలో ఈ తంతు కాచనపల్లి బండ్లకుంట, గౌరారం,మొట్ల తిమ్మాపురం, కొత్తపేట, ధర్మాపురం, వినోభనగరం, బయ్యారం, కంబాలపల్లి,



మిర్యాలపెంట, సాంభతండ, నారాయణ పురం, తీత్రి తండ, మొట్ల తండ తదితర రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దు ప్రాంతాలలో ట్రెంచ్ హద్దులను దాటి పోడు సాగు ఏదేచ్ఛగా కొనసాగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పోడు నియంత్రణ చేయకుంటే,రాబోయే రోజుల్లో చూడటానికి కూడా ఫారెస్ట్ మిగలదేమో అని సందేహాలు నెలకొన్నాయి.ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి గుట్టల మీద అడవులను నరికి పోడు చెయ్యకుండా అడ్డుకొని అడవి రక్షి ంచాలని పలువురు కోరుకుంటున్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 27 ప్రభాతవార్త :*

జులై 7న నిర్వహించే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాకేంద్రాలలో ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవాలని ఎంఈఎఫ్ జాతీయ నాయకులు కుమ్మరి రాజన్న మాదిగ అన్నారు. హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీలో ఎంఈఎఫ్ యూనివర్సిటీ ఇన్చార్జి బొక్క మొగిలి ఆధ్వర్యంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఈఎఫ్ జాతీయ నాయకులు కుమ్మరి రాజన్న మాదిగ



హాజరై మాట్లాడుతూజులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లా కేంద్రాలలో ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవాలన్నారు. హనుమకొండ జిల్లాలో ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో జరిగే ఆవిర్భావ దినోత్సవం మాదిగ ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేద్దామన్నారు. సమావేశంలో ఎంఈఎఫ్ ఆర్టీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మురళి మాదిగ, సీనియర్ నాయకులు తోట శ్రీనివాస్ మాదిగ, కిరణ్ మాదిగ, రాములు మాదిగ, మహర్షి మాదిగ, వేణు మాదిగ, గట్టయ్య మాదిగ పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**- జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న అన్నారు. శుక్రవారం లింగాలగణపురం మండలం నెల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాలోని కేజీబీవీ, మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ పాఠశాల, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న రెండు రోజులశిక్షణ కార్యక్రమానకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్‌ను నిర్ణయించే స్థాయికి ఆడపిల్లలు ఎదగాలని అందుకోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.పాఠశాలల్లో చదువుతోపాటు మానవతా విలువలు కూడా నేర్పించాలని, మైనర్ పిల్లలకు వ్యక్తిగత శుభ్రత, శరీర పెరుగుదలలో మార్పులు, దాని పర్యావసానాల గురించి వివరించాలన్నారు.పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వహించేటప్పుడు వ్యక్తిగత విషయాలను చర్చించాలన్నారు.అలాగే బాల్య వివాహాలను నిరోధించాలని, లైంగిక దాడి బాధితులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను తెలియచేయాలన్నారు. జిల్లా బాలికల అభివృద్ధి అధికారి గౌసియాబేగం మాట్లాడుతూ పిల్లలు ఏదైనా ప్రమాదం ఉందని గమనిస్తే వెంటనే 1098, 100, 181, 1930 లాంటి టోల్ ఫ్రీ నంబర్స్‌ను ఉపయోగించాలి అని సూచించారు.ఉపాధ్యాయులు పాఠశాలలో ప్రతి వారం ఒక కొత్త విషయం పై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత శుభ్రత, ఆపద సమయంలో ఎలారిపోర్ట్ చేయాలో చెప్పాలన్నారు.ప్రజ్వలసంస్థ ప్రతినిధి అంథోనిరెడ్డి మాట్లాడుతూ మనుషుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పనిచేస్తున్న పద్మశ్రీ డాక్టర్ సునీతకృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 30వేలమంది అమ్మాయిలను రక్షించి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణ విద్యా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల టీచర్స్ కీ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ట్రాఫికింగ్ చట్టాలు. (బీఎన్ఎస్- భారతీయ న్యాయ సంహిత, ఐటీపీఏ- ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రివెన్షన్ యాక్ట్, పోక్సో- ప్రివెన్షన్ అఫ్ చిల్డ్రన్స్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్స్ యాక్ట్, జేజే జువినల్ జస్టిస్ యాక్ట్‌ల గురించి వివరించారు. ఈ శిక్షణలో లఘు చిత్రాల ద్వారా, పవర్ పాయింట్ ప్రెసెంటేషన్, గ్రూప్ డిస్కషన్ ద్వారా వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఏఎంఒ శ్రీనివాస్, స్టేట్ కోఆర్డినేటర్ సురేష్‌కుమార్, కోఆర్డినేటర్ రాము, జనగామ జిల్లా నుండి కేజీబీవీ, మోడల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముగిసిన కేంద్ర బృందసభ్యుల పర్యటన

**- కలెక్టర్‌ను కలిసిన కేంద్ర బృంద సభ్యులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జలశక్తి అభియాన్‌కింద నేషనల్ వాటర్ అవార్డులో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలనకై వచ్చిన కేంద్రబృందం పర్యటన శుక్రవారం ముగియడంతో బృంద సభ్యులు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో శుక్రవారం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భజల సంరక్షణకై చేపట్టిన చర్యలు, గ్రామాలలో పారిశుద్ధ నిర్వహణ తీరు బాగుందన్నారు. బతుకమ్మకుంట అభివృద్ధి కూడా భూగర్భ జలాల సంరక్షణకి చాలా ఉపయోగపడుతుందన్నారు.అనంతరం మన జిల్లా మననీరులో భాగంగా తక్కువ ఖర్చు తో కలెక్టరేట్‌లో నిర్మించిన ఇంకుడు గుంతని కేంద్ర బృందం సభ్యులు పరిశీలించి చాలా మంచి కార్యక్రమని పేర్కొన్నారు.కాగా, ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగా కేంద్ర బృంద సభ్యులు అశ్వరావుపల్లి ఆర్ఎస్ రిజర్వాయర్, మీదికొండ చెక్‌డ్యాం, వెల్దిలో బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్, చాగల్లులో ఆయిల్ ఫామ్‌సాగు, నెల్లుట్లలో ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ప్లాంటేషన్ నర్సరీ, రఘునాథపల్లిలో ఫీజో ఎలక్ట్రిక్ మీటర్, పాలకుర్తిలో ఫామ్‌పాండ్స్, వాటర్ ట్యాంకు, పైప్‌లైన్ నిర్మాణాలు, కంపోస్ట్ షెడ్లు, జనగామలోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీఆర్‌డీఓ వసంత తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల కోసం మహిళ ఆత్మహత్య యత్నం

వైరా,జూన్27,(ప్రభాతవార్త):

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ఓ మహిళ ప్రాణాల మీదకు తెచ్చుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన వైరా మున్సిపాలిటీ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వైరా మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు గండగలపాడులో కొనకళ్ల ఉషారాణి అనే మహిళ తనకి ఇందిరమ్మ ఇళ్లు మంజూరి కావాలని ఓ కాంగ్రేస్ నాయకుడు వద్దకు వెళితే నీకు ఇళ్లు ఇవ్వరాదు అంటూ తనను దూషించాడని మనోవేదనతో కాలం చెల్లిన మందులు టాబ్లెట్స్ మింగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్థులు కొనకళ్ల ఉషారాణిని వైరా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించి మెరుగైన వైద్యసేవల కోసం ఖమ్మం



ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధ్యత మహిళా కొనకళ్ల ఉషారాణి తెలిపిన వివరాలు ప్రకారం గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామంలోనే ఉంటున్నానని తనకు ఉండటానికి ఇళ్లు లేదు. అద్దెకు రేకుల ఇంట్లో ఉంటున్నానని ఈ క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక కార్యక్రమం జరుగుతుంది. గ్రామానికి చెందిన ఓ కాంగ్రేస్ నాయకుని ఇంటికి వెళ్లి తనకు ఇళ్లు కావాలని అడిగానని ఆ నాయకుడు నాపై దూషించి నీకెందుకు ఇళ్లు ఇవ్వాలని, నీకు ఇళ్లు రాదు మాకు నచ్చిన వారికి ఇస్తానని దూషించడంతో మనస్థాపానికి గురై మందులు మింగడం జరిగిందని ఆమె తెలిపింది. గ్రామంలో 64మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా అర్హులుగా ఉన్నట్లు గుర్తించారు. అందులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వారికి నచ్చిన విధంగా 30 మందిని ఎంపిక చేసి అధికారులకు పంపించడం జరిగింది. వాటిలో 20 మందిని అధికారులు ఫైనల్ చేయడం జరిగింది. మహిళ ఆత్మహత్య ఎత్తడానికి ప్రయత్నించిన సంఘటనతో గండగలపాడు గ్రామానికి చెందిన ప్రజలు వైరా మున్సిపాలిటీ వద్ద ఆందోళన చేపట్టి నిజమైన అర్హులకు ఇళ్లు ఇవ్వాలని వినతిపత్రం అందించారు.

# హత్య కేసు లో ప్రధాన నిందితుల బైండోవర్

## పూచీకత్తు నగదు జప్తు చేసిన నూతనకల్ పోలీసులు

సూర్యాపేట జూన్ 28 (ప్రభాతవార్త):

అలవాటుగా నేరాలకు పాల్పడే వారిని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, సస్పెక్ట్ షీటర్స్ ను, రౌడి సీటర్స్ నుసమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిని మళ్లీ నేరాలు చేయకుండా ఉండాలనే సదుద్దేశంతో, వారు సత్ప్రవర్తనగా ఉండడానికి గాను మండల మెజిస్ట్రేట్ వద్ద 6 నెలలు లేదా సంవత్సర కాలానికి పూచికత్తుతో బైండోవర్ చేయబడం జరుగుతుంది అని, పౌరుల సత్ప్రవర్తన కోసం పోలీస్ శాఖ బైండోవర్ అనే నిబంధనను అమలు చేస్తుంది అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపినారు. ఈ నిబంధనను ఎవరైనా ఉల్లంఘించి బైండోవర్ కాల పరిమితిలో ఉండి మళ్లీ నేరానికి పాల్పడినట్లయితే అలాంటి వారు బైండోవర్ సమయంలో ఎంత మొత్తానికి పూచికత్తులు చేయబడుతారో ఆ డబ్బును మండల మెజిస్ట్రేట్ ఎంఎల్ యం ర్ ఓ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ ఖాతా నందు జమ చేయడం జరుగుతుంది అన్నారు.గత మార్చి నెలలో మిర్యాల గ్రామంలో జరిగిన హత్య కేసులో ప్రధాన నిందితులైన ఏ 1 కనకటి వెంకన్న . వెంకటేశ్వర్లు, తి2 కనకటి శ్రావణ్ వీరిద్దరూ ఈ హత్య జరగడానికి ముందు గ్రామంలో ఉన్న తగాదాల విషయమై 9 నెలల క్రితం 1 సంవత్సర కాలానికి నూతనకల్ ఎమ్మార్వో వద్ద బైండోవర్ చేయడం జరిగినది. వీరు ఇద్దరూ బైండోవర్ కాలపరిమితి ఉండగానే హత్యా నేరానికి పాల్పడ్డారు, బైండోవర్ నిబంధనల ప్రకారం వీరు ఒక్కొక్కరు రూ. 1 లక్ష రూపాయలకు పూచికత్తులు ఉన్నారు, ఈ నిబంధనల ప్రకారం ఎమ్మార్వో గారి ఉత్తర్వుల మేరకు ఈరోజు ఇద్దరు నిందితులచే ప్రభుత్వ ఖాతా నందు ఒక్కొక్కరికి రూ.1 లక్ష రూపాయలు చొప్పున జమ చేయించడం జరిగినది అని ఎస్పిగారు తెలిపినారు. ఈ ఇద్దరు హత్య కేసులో ప్రధాన నిందితులు ప్రస్తుతం పీడి యాక్ట్ నమోదు చేయబడి సెంట్రల్ జైల్లో శిక్షను అనుభవిస్తున్నారు. బైండోవర్ నిబంధన ఉల్లంఘించేది ఎంతటి వారైనా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బైండోవర్ నగదును జప్తు చేస్తామని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం

సూర్యాపేట టౌన్, జూన్ 27, (ప్రభాతవార్త)



:జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో శుక్రవారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర కార్యదర్శి నకిరికంటి నాగరాజు, కోశాధికారి సోమా అశోక్, ఈగ వెంకటేశ్వర్లు, సోమ సుమన్, చంద్రశేఖర్, శంకర్, నాగేశ్వరరావు, రామ్మూర్తి, విద్యాసాగర్, ధరూరి రాఘవాచార్యులు,ఫణి కుమార్ ఆచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## స్నేహితురాలికి పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

మోతె..జూన్ 27 (ప్రభాత వార్త..

స్నేహితురాలు ఆపదలో ఉందని తెలుసుకున్న బాల్యమిత్రులు భరోసా కల్పించారు. మునగాల మండలం నరసింహులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు గద్దం సంధ్య విద్యనభ్యసించారు. గుండె, ఊపిరితిత్తుల సమస్యతో అనారోగ్యం పాలై చికిత్స పొందుతున్నారు. అప్పుడు ఆమెతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు విషయం తెలుసుకొని రూ. 41 వేలను జమ చేశారు. శుక్రవారం మండలంలోని నామవరం గ్రామంలో వారి నివాసానికి వెళ్లి నగదును ఆమెకు అందజేశారు. ఆరోగ్యం కుదుటపడాలని దేవుడిని ప్రార్థించారు. స్నేహితులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడమే నిజమైన స్నేహమని వారు అభిప్రాయపడ్డారు. ధైర్యంగా ఉండాలని, మేమున్నామనే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్ కె. నాగుల్ మీరా,సతీష్ ,లక్ష్మీ నారాయణ , వీరబాబు ,మధుసూదన్, రఫీ , ఉప్పల చారి, సరిత, నాగమణి, ఉపేంద్ర ,స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## డివి కృష్ణ ఆశయాలను కొనసాగిస్తాం



తల్లాడ, జూన్ 27, (ప్రభాతవార్త)

ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ డివి కృష్ణ ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా అన్నారు. కామ్రేడ్ దుగ్గంపూడి వెంకట కృష్ణ (డివికె) మూడవ వర్ధంతి సందర్భంగా తల్లాడలో శుక్రవారం టియుసిఐ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విప్లవ ఉద్యమానికి వన్నె తెచ్చిన నాయకుడు, ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు నేత, ప్రజాపంథా పోరాటాలకు పునాది వేసి ఉద్యమ నిర్మాణ కర్త కామ్రేడ్ డివికె అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ కామ్రేడ్ డివికె. మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ కమిటీ అధ్యక్షులు పఠాన్ నాగుల్‌మీరా, సీహెచ్. రాఘవ, నారాయణ, వెంకన్న, బడే మియా, యూసుఫ్, రాఘవ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ జాయింట్ కలెక్టర్ రాంబాబు

నూతనకల్.. జూన్ 27 (ప్రభాతవార్త.



భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి లో భాగంగా గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూర్యాపేట అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు కోరారు శుక్రవారం మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలో నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి పరిశీలనను ఆకస్మికంగా తనకి నిర్వహించి రైతులతో మాట్లాడారు రెవిన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను విచారణను పారదర్శకంగా నిర్వహించి ఆగస్టు 14 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు నాయక్ తహసిల్దార్ వంశీరాజ్ ఆర్ఐ సర్వే సిబ్బంది రైతులు ఉన్నారు

## రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

నూతనకల్.. జూన్ 27 (ప్రభాతవార్త.

.రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ శ్రీనివాసరావు హెచ్చరించారు శుక్రవారం మండల కేంద్రంలోని రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనకి నిర్వహించి మాట్లాడుతూ రేషన్ డీలర్లు సమయపాలన పాటించి స్టాక్ రిజిస్టర్ ను సక్రమంగా నమోదు చేయాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షుడు కాసో శంకర్ మారగాని మారయ్య తదితరులున్నారు



# పునర్వసు నక్షత్రం పురస్కరించుకుని ఘనంగా పర్ణశాల రామయ్య కళ్యాణం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంకు అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల క్షేత్రం నందు శుక్రవారం పునర్వసు నక్షత్రం పురస్కరించుకుని సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చక స్వాములు పవిత్ర గోదావరీ నదీ జలాలను తీర్థ బిందెలో తీసుకొని వచ్చి పర్ణశాల సీతా లక్ష్మణ సమేత రామచంద్ర మహాప్రభువుల వారికి పంచామృతములతో విశేష అభిషేకము తిరుమంజనం నిర్వహించి అనంతరం స్వామివారికి పునర్వసు నక్షత్ర కళ్యాణ మహోత్సవమును అర్చక స్వాములు సాంప్రదాయ బద్ధంగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనము మాంగల్య ధారణ అనంతరం కళ్యాణ తలంబ్రాలు ఘట్టములను వైభవంగా నిర్వహించారు. భక్తులు ఇట్టి కార్యక్రమమును వీక్షించి స్వామివారి కల్యాణ అక్షతలు శిరసన ధరింప చేసుకొని అనంతరం



దేవస్థానం వారు ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారికి అమ్మవారికి కట్నం కానుకలు సమర్పించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్ వారి పర్యవేక్షణలో ఆలయ ముఖ్య అర్చకులు అయిన మదన మోహనాచార్యులు, భార్గవాచార్యులు, వెంకటాచార్యులు భారద్వాజాచార్యులు పాల్గొన్నారు. కల్యాణ కట్నములుగా రూ.25,534లు భక్తులు సమర్పించారు.

# పర్ణశాల సీతారామలక్ష్మణులకు వెండి కవచాలు వితరణ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

పర్ణశాల దేవస్థానం నందు పర్ణశాల రాములవారికి అమ్మవారికి లక్ష్మణ స్వామి వారికి నెల్లూరు వాస్తవ్యులు ఒగిలి సంతోష్ కుమార్ రెడ్డి సాహిత్య దంపతులు వెండిపై బంగారు కోటింగ్‌తో స్వామివారి సంపూర్ణ కవచాలను విరాళంగా సమర్పించారు. ఇట్టి కవచాలను 10.500 కేజీల వెండితో తయారు చేయగా సుమారు 11 లక్షల ఖర్చు కాబడినదని వారు తెలియపరచారు. స్వామి వారిపై ఉన్న అపార భక్తిశ్రద్ధలతో ఇట్టి కవచాలను కానుకగా సమర్పించారు. ముందుగా భద్రాచల దేవస్థానంలో అధికారికంగా ఆలయ ఈవోకి ఇట్టి కవచాలను పర్ణశాల తీసుకొని వచ్చి, పునర్వసు కల్యాణంలో సతీ సమేతంగా పాల్గొని, తదుపరి సంప్రోక్షణ కార్యక్రమాల అనంతరం స్వామివారికి అలంకారం కొరకు ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్‌కి అందజేసినారు. ఒక పర్యాయం అలంకార దర్శనం చేసుకొని తిరిగి భద్రాచలం కార్యాలయంలో అప్పగించి అధికారిక నమోదుల తదుపరి తిరిగి పర్ణశాల దేవస్థానంనకు ఆప్పగించ్చిన తర్వాత స్వామివారికి అలంకారములు ప్రారంభించుట జరుగుతుంది.









# భద్రాద్రి రామయ్యకు వెండి కవచాలు బహూకరణ

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి నెల్లూరుకి చెందిన ఓ. సంతోష్ కుమార్ రెడ్డి, సాహిత్య అను దంపతులు శుక్రవారం వెండికవచాలను బహుకరించారు. శ్రీ స్వామివారి దర్శనార్థం వచ్చిన వీరు ముందుగా దేవస్థానం అధికారులకు ఈ కవచాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు గావించారు. కావచాలు లు తొమ్మిది కేజీలు బరువుతో రూ.12 లక్షలు విలువగలవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భవాని రామకృష్ణ, పర్యవేక్షకుడు



లింగాల సాయిబాబా, వైదిక బృందం పాల్గొన్నారు.

# సమగ్రకుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి

## - టీఎస్ యుటిఎఫ్

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :

టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని మండల తహశీల్దార్ డి.జగదీశ్వర ప్రసాద్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ నెలలో ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలో 25 మంది ఉపాధ్యాయులు సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్నారని, ఆ



సమయంలో 5 రోజులు ప్రభుత్వ సెలవు దినాలలో పనిచేసిన కాలానికి గాను సీసీల్స్ మంజూరు నిమిత్తం అవసరమైన అటెండెన్స్ సర్టిఫికెట్ లను ఇప్పించాలని మండల తాసిల్దార్ ని కోరా రు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రమేష్ చంద్, సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, మండల కార్యదర్శి సైదులు, సీనియర్ ఉపాధ్యాయులు శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.శ్రీనివాసరావు పీజీ హెచ్ఎంకు ఘన సన్మానం

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలంలో పనిచేసి పదోన్నతి పై మెదక్ జిల్లా బోనాలు హైస్కూల్లో పనిచేసి రిటైర్ అయిన అనుముల శ్రీనివాసరావు గారి దంపతులను టీఎస్‌యుటీఎఫ్ చర్ల మండల కమిటీ వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మండల అధ్యక్షులు కాక రాంబాబు అధ్యక్షత వహించగా టీఎస్‌యుటిఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బి మురళీమోహన్ మాట్లాడుతూ, ఏజెన్సీ మండలంలో పనిచేసే మెదక్



బోనాల హైస్కూల్లో రిటైర్ అయిన ఉపాధ్యాయుని మర్చిపోకుండా పిలిసి సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేయడం మంచి విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటిఎఫ్ నాయకులు బత్తుల శ్రీనివాస్, చిట్టి బోతుల.వేణుగోపాల్, రిటైర్డ్ ఉపాధ్యాయులు దొడ్డి తాతరావు, ఏటీపీ అధ్యక్షులు ఎస్ రామారావు, టీఎస్‌యుటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వి .బాలకృష్ణ, ఎస్ బాలకృష్ణ, పి.రాధ, సావిత్రి, శ్రీలక్ష్మి, యాడమరాజు, కె . యాదగిరి,ప్రదీప్, రవి కిషోర్, చిట్టిబాబు, గౌతమి తదితరులు పాల్గొన్నారు.





# గ్రామ గ్రామాన పార్టీ విశిష్టతని పెంచాలి

## - ప్రగలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిధులు కేటాయించాలి

## - మాజీ డిసిసిబి చైర్మన్ ఎలమంచిలి రవికుమార్

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండల స్థాయి సిపిఎం రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభించిన మాజీ డిసిసిబి జిల్లాచైర్మన్ సిపిఎం సీనియర్ నాయకులు ఎలమంచిలి.రవికుమార్ గారు ప్రారంభించారు వారు మాట్లాడుతూ ఈరోజు రేపు జరిగే శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని మండలంలో గ్రామ గ్రామమున పార్టీ విశిష్టతని పెంచాలని స్థానిక సమస్యలపరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని మండలంలో అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని భూమిలేని నిరుపేద కుటుంబాలకి ఇల్లు మంజూరు గాక లబోదిబో అంటున్నారని భూములు.ఉద్యోగాలు. ఉన్నవాళ్లకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని తక్షణమే రీ సర్వే చేసి గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిక చేశారు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న ప్రగ్గాలపల్లిలిఫ్ట్ ఇరిగేషన్ కి తక్షణమే నిధులు కేటాఇంచాలని. సుమారు 45.గ్రామాలకు 10వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ఆ ప్రాంత రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా సిపిఎం మండల కార్యదర్శి వ్యవహరించారు. ఉదయం. ..మతం మతోన్మాదం..క్లాస్ కొలగాని బ్రాహ్మచారి. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు. మధ్యాహ్నం.. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర నర్సా రెడ్డి క్లాస్ బోదించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు కోలగాని బ్రహ్మచారి. జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచిలి వంశీకృష్ణ. మర్మం చంద్రయ్య కోర్స. చిలకమ్మా. మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లి సత్యనారాయణ. ఎలమంచిలి శీను బాబు. కొమరం చంటి. అలాగే ఖాదర్ బాబు.నాయకులు. మర్మం సమ్మక్క. కాకా కృష్ణ. సోడి రాంబాబు. ప్రసాద్. కల్లూరి వీరభద్రం. మాజీ సర్పంచులు మడే రాజేష్.తోడం తిరుపతిరావు. సోయం పార్వతి. అచ్చిరాజు దుమ్ముగూడెం శాఖ సభ్యులు బైరెడ్డి సతీష్ హుషన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు భద్రాచలంలో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :



శనివారం ఉదయం 8.00 గంటలకు జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించబడునని అథ్లెటిక్ కోచ్ గిరిప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు 10, 12 మరియు 14 సంవత్సరాల లోపు బాల,బాలికలకు 60 మీటర్లు పరుగు పందెం, స్టాండింగ్ బ్రాడ్జామ్, లాంగ్ కిచౌలిన్ అంశాలలో ఎంపికలు ఉంటాయని, ఈ ఎంపికలలో ప్రతిభ చూపిన వారికి జులై ఆరవ తేదీ హనుమకొండలో జరుగు రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు పంపుతామని, కావున జిల్లాలోని అ అథ్లెటిక్ క్రీడాకారులు ఈనెల 28న ఉదయం 8 గంటల లోపు తెలపాలని అన్నారు.వివరాలకు 8522067157 సంప్రదించాలని సూచించారు.

# ఇతర యూనియన్ ల నుండి ఐ ఎన్ టీ యు సిలో చేరిన పీవీకే 5 ఉద్యోగులు

రుద్రంపూర్, జూన్ 27 – ప్రభాతవార్త:

పీవీకే 5లో ఇతర యూనియన్ లలో పనిచేయుచున్న యువ కార్మికులు ఐ ఎన్ టీ యు సి యూనియన్ లో ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో భారీగా చేరడం జరిగినది. పీవీకే 5ఆవరణలో పిట్ సెక్రటరీ చిలక రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ లో చేరినవారికి వైస్ ప్రెసిడెంట్ రజాక్ కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... ఐ ఎన్ టీ యు సి యూనియన్ కేంద్ర అధ్యక్షులు సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో రెవిన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతో యూనియన్ మీద వున్న నమ్మకంతో చేరిన యువ కార్మికులు యూనియన్లో క్రియాశీలక పాత్ర పోషించి యూనియన్ కు మంచి పేరు తేవాలని కోరినారు. యూనియన్ లో చేరినవారు. బానోత్ హుస్సేన్, ఎల్ అఖిల్, ఎల్ శివ, బి



రవీందర్, బి వెంకన్న, బి నరేష్, ఎల్ ఈశ్వర్, సుధాకర్, ఎల్ గణేష్, టీ బాలకృష్ణ, బొక్క సందీప్.ఈ చేరికల కార్యక్రమం లో పాల్గొన్నవారు. బూటుక రాజేశ్వర్ రావు, గౌస్, సకినాల సమ్మయ్య, పోశం శ్రీను, మల్లారపు కొమరయ్య, సీతారాం, వీరన్న, బాలు, వల్లలా సంబమూర్తి, రామస్వామి, కొమ్ము సాంబయ్య, ఘన్ శ్యామ్,రామ్మోహన్ రావు, ఎన్ వెంకటేశ్వర్లు, నాగరాజు, రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వైద్యశాలలో సమస్యలు పరిష్కరించాలి: బీఎంఎస్

## - ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి




కొత్తగూడెం, జూన్ 27 – ప్రభాతవార్త:


కొత్తగూడెం బీఎంఎస్ భవన్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్–బీఎంఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశానికి కార్పొరేట్ ఉపాధ్యక్షులు జి.వి. కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జాతీయ కార్యదర్శి ఏబీకేఎంఎస్ అండ్ జేబీసీసీఐ సభ్యుడు పి. మాధవ్‌నాయక్ మాట్లాడుతూ... సింగరేణి వైద్యశాలలో గత కొంతకాలంగా మానవ వనరుల (మ్యాన్ పవర్) లోపం తీవ్రమైన సమస్యగా మారిందని పేర్కొన్నారు. స్పెషలిస్ట్ డాక్టర్లు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆయాలు, స్వీపర్లు వంటి కీలక విభాగాలలో అనేక పోస్టులు ఖాళీగా ఉండటంతో, నాణ్యమైన వైద్య సేవలపై ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా ఫార్మసీ విభాగంలో సుమారు 38 పోస్టులు ఖాళీగా ఉండటం, అలాగే రిటైర్ అయిన సిబ్బంది స్థానాల్లో భర్తీలు చేపట్టకపోవడం వల్ల, మిగతా ఉద్యోగులపై పని భారం అధికమైందన్నారు. ఆయాలు, స్వీపర్ల కొరత కారణంగా హాస్పిటల్ శుభ్రతపై ప్రభావం పడుతోందని అన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని, వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలానే, మందులు, వైద్య పరికరాల కొనుగోలు విధానంలో సరళీకరణ అవసరమని, ప్రస్తుతం వందల కోట్ల విలువ గల మైనింగ్ కాంట్రాక్టులకు వర్తించే రివర్స్ టెండరింగ్, నేగోషియేషన్ వంటి సంక్లిష్ట ప్రక్రియలను, మందుల కొనుగోలుకూ వర్తింపజేస్తున్న కారణంగా నాణ్యమైన మందుల సరఫరాలో జాప్యం ఏర్పడుతోంది అన్నారు. వైద్య పరికరాల విషయంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. దీంతో, సమయానికి పరికరాలు అందక, వైద్య సేవలపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు.సింగరేణి యాజమాన్యం, మందులు మరియు వైద్య పరికరాల కొనుగోలుకు ప్రత్యేకంగా సరళీకృత విధానాన్ని రూపొందించి, సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. ఇందువల్ల కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే మార్గం మరింత వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు.పై సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ, త్వరలో యాజమాన్యానికి మెమోరాండం సమర్పించాలనే తీర్మానాన్ని ఈ సమావేశం ఆమోదించింది.ఈ సమావేశంలో టీ.ఎస్. పవన్ కుమార్ (చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అండ్ స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యుడు), రామ్‌సింగ్ (యూనియన్ ఉపాధ్యక్షుడు), మోగిలిపాక రవి (కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు), ఊట్ల గణేష్ (కార్పొరేట్ సెక్రటరీ), నాగప్రసాద్ (కొత్తగూడెం ఏరియా కార్యదర్శి), నాయకులు ఎం. శ్రీనివాస్, నరేందర్, మూర్తి, ।. నాగేశ్వరరావు, శ్యాం ప్రసాద్, అయితా రవి, ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారుల పొలంబాట కార్యక్రమం

## - సర్కిల్ డీఈ కృష్ణ వెల్లడి

కొత్తగూడెం, జూన్ 27 – ప్రభాతవార్త:

రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఇందులో వంగిన పోల్ లను, లూజ్ లైన్ లను సరిచేస్తున్నామని, మధ్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని కొత్తగూడెం సర్కిల్ డివిజనల్ ఇంజనీర్ ఎన్.కృష్ణ అన్నారు. తీగల మధ్య అవసరం ఉన్న చోట స్పేసర్స్ పెడుతున్నామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సేఫ్టీ ఆఫీసర్, డివిజినల్ ఇంజనీర్ టెక్నికల్ శ్రీ ఎన్.కృష్ణ తెలిపారు. ఇప్పటివరకు పొలంబాట కార్యక్రమం ద్వారా వంగిన పోల్ లు 1215, లూజ్ లైన్లు 1255, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు 149, మార్చినామని తెలిపినారు. రైతులకు మరింత మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, వారి సమస్యల పరిష్కార ధ్యేయంగా పొలంబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని అన్నారు. రైతులకు విద్యుత్ ప్రమాదల పట్ల అవగహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యుత్ పట్ల జాగ్రత్త గా ఉండాలని ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయని తెలిపారు. అలాగే దీనితో పాటుగా విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా మెరుగైన సరఫరా అందించడానికి వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు.



కెపాసిటర్లు పెట్టుకోవడం వలన మోటార్ల జీవిత కాలం పెరుగుతుందని, లోవోల్టేజి సమస్య ఉండదని అన్నారు. కెపాసిటర్లు అమర్చడం వలన రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫాక్టర్ మెరుగు పడి ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు. ఒకవేళ ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ అయితే వ్యవసాయదారులు వెంటనే 1912 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలనీ అన్నారు. ఆ ఫిర్యాదు సమాచారం వెంటనే వెబ్ అప్లికేషన్ ద్వారా సంబంధిత అధికారి మొబైల్ యాప్ కి వెళ్తుంది. సదరు అధికారి ఆ ట్రాన్స్ఫార్మర్ ను చెక్ చేసి ఫెయిల్ అయ్యిందని నిర్ధారించుకొని వెంటనే ఫెయిల్ అయ్యిందని యాప్ లో నమోదుచేస్తే సంబంధిత ఎస్పీఎం షెడ్ అధికారికి ఆ సమాచారం వెళ్తుంది. ఆ తర్వాత ఎస్పీఎం షెడ్ అధికారి వెంటనే మరొక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి ఆ అధికారికి ట్రాన్స్ఫార్మర్ ను తీసుకు వెళ్ళవలసిందిగా సమాచారం యాప్ లో నమోదు చేయడం తో ఆ సమాచారం వెళ్తుంది. ఆ ట్రాన్స్ఫార్మర్ ను ఫెయిల్ అయిన చోట ఏర్పాటు చేయడం తో ఫిర్యాదు చేసిన రైతుకు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మెసేజ్ వెళ్తుంది. ఇలా త్వరిత గతిన ట్రాన్స్ఫార్మర్ లను మార్చడం వలన రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ ప్రక్రియలో ఒక వేళ 48 గంటలు దాటి ఆలస్యం జరుగుతుందని గుర్తిస్తే పై అధికారులు వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు జరిగేటట్లు చేస్తారని అన్నారు. రైతులందరూ తప్పకుండా 1912 కి ఫోన్ చేసి తమ సమస్యను తెలపాలని కోరుతున్నారు. రైతులు, వినియోగదారులు స్వయంగా విద్యుత్ శాఖకు తెలపకుండా స్వయంగా కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, కాబట్టి 24/7 అందుబాటులో ఉండే విద్యుత్ శాఖ సిబ్బంది ని సంప్రదించి పనులను చేసుకోవాలని కోరుతున్నారు .




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# బదిలీపై వెళ్తున్న ఏజెంట్ బూర రవీందర్‌కు సన్మానం

రుద్రంపూర్, జూన్ 27 – ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో నిబద్ధత, నైపుణ్యం, సుదీర్ఘ అనుభవానికి ప్రతీకగా నిలిచిన బూర రవీందర్ గత నాలుగు సంవత్సరాలుగా పివికే నం.5 ఇంక్లైన్ మైన్ ఏజెంట్‌గా విధులు నిర్వహిస్తూ, సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం కోసం విశేషంగా కృషి చేశారు. ఆయనను ఇటీవల డైరెక్టర్ (ఆపరేషన్స్) కార్యాలయానికి బదిలీ చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం పివికే నం.5 ఇంక్లైన్ ప్రాంగణంలో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని రవీందర్‌పై తమ ప్రేమాభిమానాలను, కృతజ్ఞతాభివ్యక్తిని హృదయపూర్వకంగా వ్యక్తపరిచారు.ఈ సందర్భంలో పివికే నం.5 ఇంక్లైన్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... మీ నిర్వహణా నైపుణ్యం, కృషి, నిబద్ధత ఈ యూనిట్‌కు విలువైన దోహదం చేసాయి. మేము మీతో కలిసి పనిచేయడం గర్వకారణంగా భావిస్తున్నాము. మీ భవిష్యత్ బాధ్యతల్లో మీరు మరింత ఉన్నత స్థాయికి చేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మీరు మరియు మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, ఆనందంగా, అభివృద్ధి పథంలో సాగాలని శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.” ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు గా మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, సేఫ్టీ ఆఫీసర్ కిషోర్ బాబు, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, అదనపు మేనేజర్ అనిల్ సాగర్, వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల తరఫున: మల్లికార్జున్ (ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి), ఎండి రజాక్ (ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్, కొత్తగూడెం ఏరియా), హుమాయున్ (ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి),చిలక రాజయ్య (ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి), ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన ఏజెంట్ రవీందర్‌కు సన్మానం

రుద్రంపూర్, జూన్ 27 – ప్రభాతవార్త:

ఎస్ ఓ టు డైరెక్టర్ ఆపరేషన్స్‌గా పదోన్నతి పొంది కార్పొరేట్‌కు బదిలీ మీద వెళ్తున్న పీవీకే గ్రూప్ ఏజెంట్ బీ రవీందర్‌కు గిరిజన సంఘ నాయకులు గజమాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. పీవీకే 5 గని లో సుదీర్ఘ కాలం సేవలు అందించిన ఏజెంట్ రవీందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పీవీకి పిట్ కార్యదర్శి దేవ్‌సింగ్ మాట్లాడుతూ... పీవీకే గని లో కార్మికులతో మమేకమై ఉత్పత్తి ఉత్పాదకు తోడ్పాటు అందించడమే గాక పీవీకే గని ట్రస్ట్ తరుపున అనేక సేవ కార్యక్రమాలలో పాల్గొంటూ అందరి మనస్సులు గెలుచుకున్నారు అని కొనియాడారు. ఆయన పీవీకే గని నుండి బదిలీ కావడం ఒకింత బాధగా ఉన్నా ఎస్ ఓ టు డైరెక్టర్ ఆపరేషన్స్ గా పదోన్నతి పొంది కార్పొరేట్ లో సేవలు అందిస్తారని అది తమకు ఎంతో సంతోషాన్నిస్తునది అని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన సంఘ ఏజెంట్ రవీందర్ కు ఘన సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో భూక్యా రమేష్, రాంచందర్, విక్రం, చంద్రశేఖర్, బాలు, శివ, శ్రీరాం, సాయి, పవన్, సీతారాం తదితరులు పాల్గున్నారు.



# బానోత్ విజయలక్ష్మీని పరామర్శించిన మాజీ ఎంపీ సీతారాం నాయక్



పాల్వంచ టౌన్, జూన్ 27 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రూరల్ మండలంలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బానోత్ విజయలక్ష్మీ భర్త కిషన్ నాయక్ అకాల మరణం చెందడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించేందుకు బీజేపీ రాష్ట్ర నాయకులు, మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్ శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లారు.వారు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి, కిషన్ నాయక్ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భూక్యా సీతారాం నాయక్, యాడ్లపల్లి శ్రీనివాస కుమార్, బుడగం రవి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, రవి రథోట్, భూక్యా వెంకట్ నాయక్, దోమల రమేష్, మేకల రామారావు, భద్రు, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

## - పోలీస్ స్టేషన్ కొచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా మెలగాలి





చంద్రుగొండ ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శుక్రవారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడే ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న కేసులు సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి, ఎస్సై శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమణలకు గురైన పంట కాలువ రోడ్డును స్వాధీనం చేసుకోవాలి

## - మద్దుకూరు ప్రాజెక్టు ఆయకట్టు రైతులు డిమాండ్

## - గంటల వీరయ్య చెరువు కుంటపై ఉన్న ఫెన్సింగ్ వెంటనే తొలగించాలి



చంద్రుగొండ ప్రభాతవార్త :

మద్దుకూరు ప్రాజెక్టు నుండి గంటల వీరయ్య చెరువు వరకు గతంలో నిర్మించిన నీటి కాలువ, రైతులు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన రోడ్డు మార్గాన్ని కొంతమంది ఆక్రమించు కోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. వెంటనే ప్రభుత్వ నిబంధనల మేరకు కాలువ పూడిక పనులు చేపట్టి రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని శుక్రవారం మద్దకూరు ప్రాజెక్టు కింద ఉన్న రైతులు ఐబి ఏఈ నరసింహారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... చంద్రుగొండ గ్రామపంచాయతీ, మద్దుకూరు గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న రైతులకు మద్దుకూరు ప్రాజెక్టు నుంచి అయ్యన్నపాలెం గంటల వీరయ్య చెరువు కుంట వరకు గతంలో నీటి కాలువతో పాటు రోడ్డు మార్గం ఉండేదని కొంతమంది కాలువను మూసి వేయడంతో పాటు, రైతులు వెళ్లే దారిని సైతం ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. దీంతో రైతులు వ్యవసాయ పనులకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే కాలువ మూసివేయడం ద్వారా చివరి ఆయికట్టుకు నీళ్ల అందటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు మేరకు కాల్వ పూడిక పనులు చేపట్టి రోడ్డు మార్గాన్ని యధాతదాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అలాగే గంటల వీరయ్య చెరువు కట్టపై అక్రమంగా ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను కూడా వెంటనే తొలగించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నరుకుల్ల వాసు, నరుకుల్ల సత్యనారాయణ, పోట్రూ నరసింహారావు, దండగుల పుల్లారావు, నరుకుల్ల వెంకటేశ్వరరావు, నరుకుల్ల అప్పాజీ, రైతులు పాల్గొన్నారు.

# స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి...

## - ఓసి ప్రభావిత ప్రాంతాల్లో యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి



కొత్తగూడెం టౌన్, జూన్ 27 – ప్రభాతవార్త:

స్థానిక పెనగడప గ్రామంలో సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు పాల్గొని మాట్లాడారు. త్వరలోనే సింగరేణి ఓపెన్ కాస్ట్ లో బొగ్గు ఉత్పత్తి చేయడానికి సౌదా అనే కంపెనీ రాబోతుందని ఈ కంపెనీలో సింగరేణి ప్రభావిత ప్రాంతాల యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇదే ఓసి నందు వివిధ కంపెనీ లో గతంలో పనిచేసిన కాంట్రాక్టు కార్మికులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందరికీ న్యాయం చేశాకనే, మిగతా యువతకు ఉద్యోగం కల్పించాలని అన్నారు. స్తానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వకుండా, దరఖాస్తుల పేరుతో వేరే ప్రాంతాల యువతను ఆకర్షించి లోపాయికరి ఒప్పందాలు చేసుకొని డబ్బులను సొమ్ము చేసుకునే పని చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇటువంటి భ్రమలో కల్పించే కంపెనీ ప్రకటనలు నమ్మొద్దని యువతకు పిలుపునిచ్చారు .యువకులకు ఉద్యోగాలి ఇప్పిస్తామని పేరుతో అడ్డదారులు తొక్కేందుకు అక్రమాలు చేసే వ్యక్తులను నమ్మొద్దని ఆయన అన్నారు. అక్రమాలకు పాల్పడే వ్యక్తులు తమరికి మోసం చేస్తే సిఐటియు సంఘ నాయకులకు దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. స్థానిక యువతకు ప్రాధాన్యతనిచ్చి సి ఎస్ ఆర్ పాలసీని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. యువకులను మోసం చేసే పద్ధతికి పాల్పడితే పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు .స్థానిక యువకులకు ఉద్యోగాలు ఇచ్చేవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భూక్య రమేష్ పప్పుల ప్రమోద్, సిఐటియు పెనగడప గ్రామ నాయకులు అల్లి నాగయ్య ,కట్ట శ్రీను, గణేష్, మాధవరావు, సురేష్ ,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పాలనలో జిల్లా అభివృద్ధి శూన్యం...

## - హామీలు అమలు చేయడంలో అపసోపాలు పడుతున్న సర్కార్

## - బీజేపీ రాష్ట్ర నాయకుడు అజ్మీరా సీతారాం నాయక్

పాల్వంచ టౌన్, జూన్ 27 – ప్రభాతవార్త:




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర నాయకులు అజ్మీరా సీతారాం నాయక్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని వనరులు ఉన్నా అభివృద్ధి దిశగా ప్రస్తుత ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని తీవ్ర స్థాయిలో విమర్శించారు."ఈ జిల్లా పరిశ్రమల పరంగా ఎంతో బలమైనదిగా ఉండేది. కేటీపీఎస్, ఎన్ఎండీసీ, ఏపీ స్టీల్ వంటి సంస్థలతో ఓ వెలుగు వెలిగిన పాల్వంచ ఇప్పుడు వలసల జిల్లా అయిపోయింది. ఈ దుస్థితికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఎన్ఎండీసీ మూతపడటం, కేటీపీఎస్‌పాత ప్లాంట్ కూల్చివేత వంటి నిర్ణయాలే ఇందుకు కారణం," అని ఆయన అన్నారు.ప్రస్తుతం పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు."ఈ ఉమ్మడి జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధిలో మాత్రం ఫలితాలు కనిపించడం లేదు," అని ఆరోపించారు. ముఖ్యంగా గిరిజనుల ప్రాధాన్యత కలిగిన షెడ్యూల్ ఏరియాలలో పాల్వంచ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు సమయంలో సంప్రదింపులు లేకపోవడం తగదని ఆయన అన్నారు.కిన్నెరసాని ప్రాజెక్టు పర్యాటక అభివృద్ధి, 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ అవసరం, మరియు పాల్వంచ విమానాశ్రయ ప్రతిపాదన వంటి అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు."కేంద్ర ప్రభుత్వం విమానాశ్రయానికి సిద్ధంగా ఉంది, కానీ రాష్ట్రం స్థల సేకరణలో జాప్యం చేస్తోంది," అని విమర్శించారు.ఇంకా, కేంద్ర నిధులతో నిర్మిస్తున్న ఇళ్లను "ఇందిరమ్మ ఇళ్లుగా" మళ్లీ పేరుమార్చి, కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించడం దారుణమని మండిపడ్డారు.ఈ సమావేశంలో బీజేపీ నేతలు భూక్యా సీతారాం నాయక్, యాడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, బుడగం రవి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, దోమల రమేష్, రవి రాథోడ్, దున్నపోతుల రాజు, దాసరి రమేష్, భూక్యా వెంకట్, మేకల రామారావు, బానోత్ వెంకటేశ్వర్లు, వీరన్న, గిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి నోట్‌పుస్తకాలు అందజేత

పాల్వంచ టౌన్, జూన్ 27 – ప్రభాతవార్త:



నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో స్కూల్ నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, స్కూల్ బ్యాగ్‌ను శుక్రవారం అందించారు. పాల్వంచ పరిధిలోని కరకవాగు గవర్నమెంట్ స్కూల్లో 7వ తరగతి చదువుతున్న ఈ బాబుకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్, నారాయణ సేవా సమితి సభ్యులు చలవాది ప్రకాష్, చలవాది రాజ్యలక్ష్మీ, మాలే రాజేష్, బచ్చు శ్రీనివాస్, డోగిపర్తి సతీష్, పాల్గొన్నారు.

# మహనీయుడు తూము ప్రకాశ రావు

**- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**

బోనకల్, ప్రభాతవార్త :



పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సర్వస్వాన్ని, ప్రాణాన్ని సైతం తాగ్యం చేసిన మహనీయుడు తూము ప్రకాశ రావు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు కొనియాడారు. మండలం లోని రాయన్నపేట, కలకోట గ్రామాల్లో సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి తూము ప్రకాశరావు 42వ వర్ధంతి సభను రాయన్నపేట, కలకోట లలో శుక్రవారం నిర్వహించారు. సభకు ముందు రాయన్నపేట పార్టీ కార్యాలయం వద్ద పార్టీ పతకాన్ని సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి దండి సురేష్ తో ఆవిష్కరించి తూము ప్రకాశరావు విగ్రహం వద్ద నివాళులర్పించారు. కలకోట గ్రామంలో యంగల రామయ్య స్తూపం వద్ద సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, బస్టాండ్ వద్ద జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, ప్రకాశ రావు స్మారక స్తూపం వద్ద



ఆయన తనయురాలు బత్తినేని నీరజలు పార్టీ పతకాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభ లో హేమంతరావు మాట్లాడుతూ...1964 నుంచి ప్రకాశరావుతో ప్రజా ఉద్యమాలలో పనిచేశారని, గ్రామ సామూహి, బంజర భూములు, ప్రభుత్వ భూములు పేదలకు, దళితులకు ఆస్తి దక్కాలని ఎనలేని కృషి చేశారని అన్నారు. రాయన్నపేట, కలకోట గ్రామాల్లో భూమి, ఇళ్లు, ఇళ్ల స్థలాలు పంచిపెట్టిన ఘనత ఈ ప్రాంతంలో కమ్యూనిస్టులకు దక్కిందన్నారు. ప్రజల కోసం పాటు పడే వారిని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ప్రత్యేకించి దళితులకు దక్కాలని బహుముఖ పోరాటాలు నిర్వహిం చడం జరిగిందన్నారు. హేళనకు గురిచేసినా, అటంకాలు కల్పిం చినా తన లక్ష్యం నుండి ఎప్పుడు తప్పుకోలేదని అందుకే ప్రకాశ రావు చరితార్థులయ్యారని పువ్వాడ తెలిపారు. తాను నమ్మిన సిద్దాంతాన్ని తూ.చ తప్పకుండా ఆచరించేవారని భాగం తెలి పారు. ప్రకాశరావు కుటుంబ సభ్యులు ఆయన చూపిన బాటలో పయనిస్తూ సమాజ హితం కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు, ప్రకాష్ రావు తనయుడు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి జక్కుల రామారావు, ఆ కె న పవన్, శాఖ కార్యదర్శులు యంగల పెద్ద రమేష్, ఏలూరి పూర్ణ చంద్ర రావు, తోటపల్లి ఆనందరావు, మదుపల్లి వెంకటేశ్వర్లు, మాతంగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు వద్దు.. ఆరోగ్యమే ముద్దు..

**- విద్యార్థులతో కలిసి ప్రధాన వీధులలో ర్యాలీ**

**- తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**- ఎస్ఐ రాజేష్**

బూర్గంపహాడ్, జూన్ 28, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలనకై ఎస్ఐ రాజేష్, సిబ్బందితో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు..మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలంటూ మత్తు వలన జీవితాలను పాడు చేసుకోవద్దని మత్తు వద్దు ఆరోగ్యమే ముద్దు అంటూ నినదిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్



మాట్లాడుతూ యువత మొదటి దశలో సరదాగా ప్రారంభం అయి చివరకు నియంత్రణ కోల్పోయి సంఘ వెతిరేక శక్తులుగా మారతారని బానిసలుగా మారి వారి బంగారు జీవితాన్ని పాడు చేసుకుంటారని అన్నారు. అదేవిధంగా యువత తల్లిదండ్రుల ఆశయాలపై దృష్టి సారించి ఉన్నతమైన విద్యని అభ్యసించి తల్లిదండ్రుల మీపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని చెప్పారు.తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తమ పిల్లలని గమనిస్తూ వాళ్ల ప్రవర్తన ఎలాగున్నది ఎలావదువుతున్నారు అని గమనిస్తూ చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.ఒక్కసారి చెడు వెసనాలకు బానిసలై దొరికిన పది సంవత్సరాల వరకు జైలు జీవితం గడపాలని కావున యువత విద్య బుద్దులు నేర్చుకొని సమాజానికి భవిష్యత్తు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ఐ ఇసనపల్లి నాగభిక్షం, హెడ్ కానిస్టేబుల్స్ నాగేశ్వరరావు, సత్యమూర్తి, మంగీలాల్, పాపయ్య, స్వామి పలువురు పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టాన్ని ఉపయోగించుకోండి

**- హ్యూమన్ రైట్స్ సొసైటి**

కల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త

కల్లూరు మండలం, ముగ్గు వెంకటాపురం గ్రామంలో బహుజన అభ్యుదయ సేవా సమితికి అనుబంధంగా నిర్వహిస్తున్న హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిమంత వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో హ్యూమన్ రైట్స్ సొసైటీ జాతీయ అధ్యక్షులు, లీగల్ అడ్వైజర్ ఐ. మహేంద్రనాథ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, వృద్దుల సంరక్షణ, పోషణ చట్టం - 2007ను సద్వినియోగం చేసుకోవాలని వృద్దులను కోరారు. అనంతరం సంస్థ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ వృద్దులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని హ్యూమన్ రైట్స్ సొసైటి ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ సొసైటి రాష్ట్ర కోఆర్డినేటర్ ఆదూరి మణి మాట్లాడుతూ భవిష్యత్తులో నడవలేని వృద్దులకు వారి ఇంటికే భోజనాన్ని క్యారేజ్‌లను ఏర్పాటు చేసి పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగుల వెంకటేశ్వరరావు, రాష్ట్ర కన్వీనర్ కువ్వారపు విజయరావు, తల్లాడ మండల అధ్యక్షులు ఆదూరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# చలో పూసుగూడెం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:


హామీలు అమలు చేయలేని, జిల్లాకు సాగునీరు అందివ్వలేని "కాంగ్రెస్ ప్రభుత్వానికి పిండప్రదానం" చేసే కార్యక్రమానికి మండలం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, కో కన్వీనర్ జానీ పాషా లు పిలుపునిచ్చారు. ఈ నెల 30వ తేదీ సోమవారం నాడు పూసుగూడెం గ్రామం వద్ద బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో "కాంగ్రెస్ ప్రభుత్వానికి పిండం పెట్టే" కార్యక్రమానికి వేలాదిగా జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది కార్యకర్తలు, ప్రజలు హాజరవుతున్నారని, ఎన్నికల్లో గెలుపుకోసం అనేక వాగ్దానాలు చేసి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలం అయ్యిందని, ప్రజలను మోసం చేస్తూ పథకాల పేరుతో రోజుకో. మాట చెపుతూ కాలం గడుపుతున్నారే తప్ప ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలిలి పార్టీ మండల ఉపాధ్యక్షులు తునికి కామేష్, సోషల్ మీడియా అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లు కటిబోయిన వెంకటేశ్వర్లు, సోడి కొండయ్య, నాయకులు రాయపూడి పున్నరాజు,యూత్ నాయకులు పూనెం రాజేష్, కొడిమి సాయమ్మ, సరియం నాగమ్మ, కొమరం జానకి తదితరులు పాల్గొన్నారు.




# వంద పడకల ఆసుపత్రికి రూ.4.02 కోట్లు మంజూరు

**- డిప్యూటీ సీఎం కృషితో అదనపు సివిల్ పనులకై ప్రతిపాదనలకు ఆమోదం**

మధిర జూన్ 27 ప్రభాతవార్త :





మధిర నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రికి రూ.4.02 కోట్ల రెండు లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఆస్పత్రి నిర్మాణానికి గాను గత ప్రభుత్వం 2021లో ప్రభుత్వ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నుండి రూ 34 కోట్లు అంచనా తో పనులు చేపట్టింది. నత్త నడకన సాగిన ఈ నిర్మాణ పనులలో నాణ్యత లోపాలతో పాటు ప్రాథమికంగా సివిల్ ఆస్పత్రి వంద పడకల ఆస్పత్రిగా మార్పుకు సంబంధించి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించి చర్యలు చేపట్టలేదని తెలిసింది. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలకు ముందు హడావుడిగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలన్న ఆలోచనతో నాటి జిల్లా యంత్రాంగం వైద్య ఆరోగ్యశాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు జిల్లా ప్రజా ప్రతినిధుల ఆదేశాలతో పనులను ఇష్టారీతిన పూర్తిచేసేందుకు కార్యోన్ముఖులు అయ్యారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ఎన్నికల ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల కావడంతో హడావుడి ప్రారంభ ఏర్పాట్లు ఆదిలోనే ఆగిపోయాయి. రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కావడం, ప్రత్యేకించి మధిర నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యతమైన ప్రోటోకాల్ పదవి డిప్యూటీ సీఎం గా స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క నియమితులు కావడం తెలిసిందే. ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజుల్లోనే నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి సారించిన డిప్యూటీ సీఎం అనాలోచిత నిర్ణయాలతో అభివృద్ధి పథకాల పేరుతో నియోజకవర్గ కేంద్రంలో ప్రజల అవసరాలు సౌలభ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇష్టారీతిన చేపట్టిన పనులలో ఒకటిగా ఉన్న ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని అధికారులతో కలిసి సందర్శించిన ఆయన ఆస్పత్రి భవన నిర్మాణం నాణ్యత లోపాలు మౌలిక సదుపాయాల కల్పనలో స్పష్టంగా కనిపించిన లోపాలు ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకించి వైద్య సేవలు ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా చేపట్టిన నిర్మాణం లోపభూ ఇష్టంగా ఉండడంతో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కాగా గత పాలకుల ఆదేశాలు ఇతర అంశాల ప్రభావంతో జరిగిన లోపాలను సరిదిద్దేందుకు గాను ఉన్నత స్థాయి ఇంజనీరింగ్ అధికారులతో ఆసుపత్రి భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలింపచేసిన అనంతరం వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పనకు గాను మరో రూ.4.02 కోట్ల రూపాయల అంచనా తో ప్రతిపాదనలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు నివేదికల రూపంలో అందజేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదించిన ఆయన వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా ఆసుపత్రి అప్ గ్రేడ్ నిధుల కింద నిధులను మంజూరు చేస్తూ ఆ శాఖ సెక్రెటరీ డా. క్రిస్టినా జెడ్ చోంగ్తు జీవో విడుదల చేశారు. దీంతో అప్గ్రేడ్ చేయబడిన మధిర సివిల్ ఆస్పత్రి వైద్య విధాన పరిషత్ ద్వారా వంద పడకల ఆసుపత్రిగా మార్పు చెందడంతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు గాను అవసరమైన పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పనకు మార్గం సుగమమైంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో నిధులు మంజూరు కావడంతో పాటు త్వరలోనే అవసరమైన సివిల్ పనులు మౌలిక వసతుల కల్పన పూర్తయిన తర్వాత ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు.

## పాము పిల్లను పట్టుకున్న ముస్లీం మహిళ

కొత్తగూడెం టౌన్, జూన్ 27 - ప్రభాతవార్త:



భజన్ మందిర్ పక్కన గల రామచంద్ర స్కూల్ ముందు ఓ పేరెంట్ బైక్ పార్క్ చేయడంతో బైక్ డూమ్ లోకి వెళ్ళిన కోడె నాగు పాము.. సుమారు రెండు గంటలపాటు ప్రయత్నించి.. బైక్ పార్టులు మొత్తం విప్పడంతో బయటికి వొచ్చిన త్రాచుపాము పిల్ల. ధైర్యం చేసి పట్టుకున్న ఓ ముస్లిం మహిళ పేరెంట్ ను స్థానికులు అభినందించిన

## మారుపేర్ల సమస్య పరిష్కారం కోసం కదిలివచ్చిన బాధితులు

- ఇల్లెందు బంగ్లోస్ ఏరియా, హెడ్డాఫీస్ ఎదుట ధర్నా



**కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:** మారుపేర్ల సమస్య పరిష్కారం కొరకై కొత్తగూడెం ఇల్లందు బంగ్లాస్ ఏరియాలో జరుగుతున్న స్ట్రక్చర్ మీటింగ్ సమావేశం వద్ద నిరసనసింగరేణి మారుపేర్ల సమస్య పరిష్కారం కొరకై 11 ఏరియా కోల్ బెల్ట్ మారుపేర్ల కార్మికులు కదం తొక్కి కొత్తగూడెం ఇల్లందు బంగ్లాస్ ఏరియాలో జరుగుతున్న స్ట్రక్చర్ మీటింగ్ సమావేశం వద్ద తమ మారుపేర్ల సమస్యను పరిష్కరించాలంటూ ఆందోళన చేయడం జరిగింది. సమస్య పరిష్కరించాలంటూ ప్లే కార్డ్తో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. 2022 లో జరిగినటువంటి ఆర్ ఎల్ సి సమావేశంలో అన్ని కార్మిక సంఘాల ఒప్పందంతో మారుపేర్ల కార్మికులకు పరిష్కారం చేయవచ్చు అని నిర్ణయించుకుని ఇప్పటికీ పరిష్కారం చూపలేదని వ్యక్తం తెలియజేశారు. అలాగే మూడు నెలల కింద జరిగినటువంటి స్ట్రక్చర్ మీటింగ్ సమావేశంలో కూడా మారుపేర్ల సమస్యను ప్రధానంగా తీసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సింగరేణి యాజమాన్యం మూడు నెలల గడువు ముగుస్తున్న ఇప్పటికీ ఎలాంటి పరిష్కారం చూపక కాలయాపన గడువుతో ఇప్పటికే రెండు ప్రాణాలను బలి తీసుకున్న సింగరేణి యాజమాన్యం కి ఇది సరికాదు. ఒకనాడు ఏ పేరైతే ఏంది అని కార్మికులను 30 సంవత్సరాలు గొడ్డు చాకిరీ చేయించుకుని ఇప్పుడు కారుణ్య నియమ కింద రావాల్సిన ఉద్యోగాలను విజిలెన్స్ విభాగం పేరుతో అనేక సంవత్సరాల నుండి కార్మికుల పిల్లలను ఇబ్బంది పెట్టవద్దు. ఉద్యోగాలు లేక మానసికంగా, అనారోగ్యాలకు గురి అయ్యి ఇబ్బంది పడుతున్నామని కన్నీటి దారతో యాజమాన్యానికి తెలియజేసుకున్నారు. ఇటీ నిరసనలు లక్క శ్రావణ్ గౌడ్, తిరుమల శ్రీనివాస్, ఈర్ల రాజయ్య, డిష్ బాబు, హరీష్ యాదవ్, వంగ సంతోష్, పార్థపల్లి హరీష్, పొన్నం వెంకటేష్, కొమ్మురమ్మ, ప్రదీప్, జిల్లాల శ్రావణ్, గుర్రం సుధాకర్, అజ్మీర్ నరేష్, అంబటి రాజశేఖర్, ఆకుల కిరణ్, మోత్కూరి రవికుమార్, కళావతి, తదితరులు 120 మంది కార్మికుల పిల్లలు నిరసనలో పాల్గొ న్నారు. ఇఫ్టూ రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వర్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్,శ్రవణ్, శ్రీనివాస్,వెంకటేష్,రవి,సందీప్, బిందు,కొమరమ్మ,

## హైడ్రోజన్ సిలిండర్ పేలి ఆర్టీజన్‌మృతి

పాల్వంచ క్రైం, జూన్ 27 - ప్రభాతవార్త:

పాల్వంచ కేటీపీఎస్ కేఉటీపీఎస్ 5వ దశ 9వ యూనిట్‌లో టర్బైన్ ఓవరాల్ పనులు చేస్తుండగా హైడ్రోజన్ సిలిండర్ పేలడంతో ఆర్టిజన్ కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి... పాల్వంచలోని ప్రశాంత్‌కాలనీలో నివాసం ఉంటున్న ముద్రబోయిన సుబ్బారావు (45) కేటీపీఎస్ 5వ దశలోని 9వ యూనిట్‌లో ఆర్టిజన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రోజువారి విధుల్లో భాగంగా టర్బైన్ వద్ద హైడ్రోజన్ సిలిండర్ క్యాప్ బిగిస్తున్న సమయంలో ఒక్కసారిగా క్యాప్ ఊడిపోయింది. దీంతో హైడ్రోజన్ సిలిండర్ పేలింది. ఆ సమయంలో సిలిండర్ వచ్చి ఆర్టిజన్ సుబ్బారావును బలంగా తాకింది. దీంతో పనిప్రదేశంలో కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన అధికారులు వెంటనే కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అప్పారావు మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

# డైరెక్టర్ (పా) అధ్యక్షతన స్ట్రక్చర్ కమిటీ సమావేశం

- పాల్గొన్న గుర్తింపు సంఘం నాయకులు
- పలు సమస్యలపై చర్చలు

**కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల పలు సమస్యలపై డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు అధ్యక్షతన కొత్తగూడెం ఇల్లెందు క్లబ్‌లో శుక్రవారం నాడు గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియూసి)రాష్ట్ర అధ్యక్షులు వి.సీతారామయ్య , జనరల్ సెక్రెటరీ కె. రాజ్ కుమార్, అన్ని ఏరియాల నాయకులతో 51 వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం లో సంస్థ డైరెక్టర్ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ... సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని సింగరేణి సంస్థ ఉత్పత్తి మరియు ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుంది అని తెలిపారు. ముందుగా ఈ సమావేశంలో 50 వ నిర్మాణాత్మక సమావేశం లో చర్చించిన అంశాల గురించి చర్చించారు. అనంతరం డైరెక్టర్ (పా) అధ్యక్షతన సుహృధ్భావ వాతావరణంలో ఉద్యోగుల డిమాండ్ల పై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.

ఈ సమావేశంలో ఈ క్రింది అంశాలపై చర్చించడం జరిగింది.

1. యాక్టింగ్ క్లర్క్‌లను క్రమబద్ధీకరణ చేయాలి
2. సెక్యూరిటీ గార్డుల ఖాళీలను అంతర్గత అభ్యర్థులచే భర్తీ చేయాలి.
3. పెండింగ్‌లో ఉన్న వివీది లను వెంటనే క్లియర్ చేయాలి.
4. ఉద్యోగులు తక్కువ గ్రేడ్ నుండి ఉన్నత స్థాయి గ్రేడ్ కు మారినప్పుడు వారికి ప్రమోషన్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
5. రాష్ట్ర లేబర్ ట్రిబ్యునల్‌లో పెండింగ్‌లో ఉన్న డ్రిల్ ఆపరేటర్ల కేడర్ స్కీమ్ కేసును (కేసు నం. 109/2014) పరిష్కరించాలని.
6. బొగ్గు ఉత్పత్తి ని సింగరేణి ఉద్యోగులు మాత్రమే నిర్వహించాలి.





**- కారుణ్య నియమకాలుః**

గని ప్రమాధాలలో మరణించిన వ్యక్తుల వారసులకు సర్క్యులర్ నెం. సీఆర్‌పీ /సీపీఆర్ ఐఆర్/ఎస్/554/2579, తేదీ. 11.12.2009 ప్రకారం వారికి గల విధ్యార్హతల ప్రకారం తగిన ఉద్యోగం కల్పించాలి. డిగ్రీ అర్హతలో ఎటువంటి వ్యత్యాసం లేకుండా చేర్చాలి. కుమారులు మరియు కుమార్తెలతో సమానంగా, అల్లుడికి కూడా కారుణ్య నియమాకాన్ని సంవత్సరం లోపు ధరఖాస్తు చేసుకొని పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి. పైన చర్చించిన అంశాలపై త్వరలో సానుకూలముగా నిర్ణయం తీసు కుంటామని డైరెక్టర్(పా) తెలిపారు.అదే విధముగా విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో కలసి కౌన్సెల్లింగ్ నిర్వహించాలని తద్వారా ఉద్యోగి రోజువారిగా విధులకు హాజరయ్యేలా చూడటం లో, భూగర్భ గనులలో ఉద్యోగుల మాస్టర్ల శాతం పెరిగేలా మరియు రక్షణ సూత్రాలు పాటిస్తూ, బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేయటంలో సంస్థకు స హ కా ర ం సహకారాలను అంధించాలని డైరెక్టర్ పా శ్రీ గౌతమ్ పొట్రు, ఐఏఎస్ గారు గుర్తింపు కార్మిక సంఘం వారిని కోరారు. ఈ సమావేశంలో యజమాన్యం తరపున డైరెక్టర్‌తో పాటు జిఎం( పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(ఫైనాన్స్) ఎం.సుబ్బా రావు, జిఎం(యూజి మైన్స్) వై. రఘు రామిరెడ్డి, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, హెచ్ఒడి(ఎంఎస్) బి.రవి, హెచ్ఒడి(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డిజిఎం (హెచ్ఆర్‌డి) రఘు కుమార్, ఏజిఎం (పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, ఏజిఎం (ఎంఎస్) వెంకయ్య, డిజిఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్, వైవిఎల్ వరప్రసాద్, బి.రాజగోపాల్, కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, ఇతర అధికారులు గుర్తింపు సంఘం తరపున (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్ర ఉపాధ్య క్షులు వంగ వెంకట్, ఎండి.అక్బర్ అలీ, ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వై.వి.రావు, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- డైరెక్టర్ పా గౌతమ్ పోట్రూ కి వినతి పత్రాన్ని అందజేసిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం నేతలు

**కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ అమలు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని, కొలిండియా వేతనాలు సింగరేణిలో కూడా అన్ని కాంట్రాక్టు పని ప్రాంతాల్లో అమలు చేయాలని ఈఎస్ఐపిఎఫ్ సమస్యను పరిష్కరించాలని, ప్రతి నెల కాంటాక్ట్ కార్మికులకు ఏడవ తారీకు లోపే జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జేఏసీ నేతలు డైరెక్టర్ పా గౌతమ్ పోట్రునీ కోరారు.. సమస్యలతో కూడిన వ్యక్తి పత్రాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ మూడు సంవత్సరాల క్రితం ఈఎస్ఐ అమలుకు అంగీకరించినప్పటికీ అందుకు అవసరమైన నిధులు ఈఎస్ఐకి జమ చేయకపోవడం మూలన కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని కాంట్రాక్ట్ కార్మికుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈఎస్ఐ అమలకు నిధులు విడుదల చేయడంతో పాటు మే ఒకటో తేదీ నాటికి సింగరేణి వ్యాప్తంగా ఈఎస్ఐ అమల్లోకి తీసుకురావాలని డైరెక్టర్



పాను కోరారు. బెల్ట్ క్లీనింగ్ మరియు సెల్ పికింగ్ కార్మికులకు సెమీస్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు టన్నెల్ లోపల మరియు ఎత్తైన ప్రదేశాల్లో పని చేస్తున్న బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు జీవో కంటే అదనంగా 20 వేతనం చెల్లించాలని సర్క్యులర్లో ఉన్నప్పటికీ సింగరేణి యాజమాన్యం దాన్ని అమలు చేయడం లేదని తక్షణమే సర్క్యులర్ ప్రకారం 20 శాతం అదనపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు పని ప్రదేశాల్లో ప్రమాదం జరిగి గాయపడిన కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వైద్య సేవలను అందించడం కోసం రిఫరల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు కాంట్రాక్ట్ కార్మికులకు సరియైన రక్షణ సౌకర్యాలు అందుబాటులో లేని కారణంగానే ప్రమాదాలకు గురవుతున్నారని ప్రమాదాలకు గురై సరియైన వైద్యం కూడా అందడం లేదని ఈ విషయంపై సింగరేణి యాజమాన్యం బాధ్యతాయుతంగా వ్యవ హరించాలని పా ను కోరారూ. కాన్వెయాన్స్ వాహనాల బిల్లుల నుండి కోత విధించిన 15 డబ్బుల సమస్యను వెంటనే పరిష్క రించాలని , ఈ డబ్బులను సీఎం పీఎఫ్ ఖాతా కన్నా జమ చేయాలని లేదంటే కార్మికులు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు 24 నెలలుగా 15 డబ్బులను చట్ట వ్యతిరేకంగా యాజమాన్యం తన దగ్గర ఉంచుకొని సమస్యను పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నా రని వారం రోజుల్లో పరిష్కారం చేస్తామని ఆర్ నెలల క్రితం హామీ ఇచ్చిన అధికారులు ఇప్పట ివరకు ఎటువంటి పరిష్కారాన్ని చూపకుండా తాత్సా రం చేయటాన్ని డైరెక్టర్ పాదృష్టి కి తీసుకెళ్లడం జరిగింది .ఈ విషయాలపై స్పందించిన డైరెక్టర్ పా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం చేసే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని డైరెక్టర్ పా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘ నాయకులకు హామీ ఇచ్చారు .సింగరేణి ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ పాణి కలిసిన వారిలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం జేఏసీ రాష్ట్ర నాయకులు బి మధు షేక్ షావలి మల్లెల రామనాథం కరుణాకర్ భూక్య రమేష్ గుగులోత్ సక్రాం తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఇంట్లో చోరీ

రుద్రంపూర్, జూన్ 27 - ప్రభాతవార్త:

రామవరం టూ టౌన్ పరిధిలోని పెనగడప గ్రామానికి చెందిన ఎస్కే అబ్బాస్ రైతు ఇంట్లో శుక్రవారం తెల్లవారుజామున దొంగలు ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న 25 గ్రాములు బంగారం, ఐదు గ్రాముల ఉంగరంతో పాటు లక్ష రూపాయలు నగదును దొంగలించి దొంగలు పరారయ్యారు. ఈ విషయమై బాధితుడు ఎస్.కె అబ్బాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ప్రతాప్ తెలిపారు. డాగ్ స్క్వాడ్‌తో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# శిక్షణ పొందుతున్న గిరిజన యువతకు వెల్డింగ్ మెషిన్స్,టూల్ కిట్స్ అందజేత

## - పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



*కొత్తగూడెం క్రైం, జూన్ 27 - ప్రభాతవార్త:* స్పెషల్ సెంట్రల్ అసిస్టెంట్ స్కీం ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఐటిఐ కళాశాలలో పలు వృత్తులలో నైపుణ్యం సాధించిన యువకులకు వెల్డింగ్ మెషిన్స్,టూల్ కిట్స్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తమ చేతులు మీదుగా అందజేయడం జరిగింది. మొత్తం 10 యూనిట్లను అందజేయడం జరిగింది. ఒక్కో యూనిట్ ధర 55,000 రూపాయలని తెలిపారు. ఐ.టి.ఐ.కాలేజీ,రుద్రంపూర్ నందు వెల్డింగ్ వర్క్ షాప్‌లో స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ స్కీమ్ (ఎస్‌సీఏ) ద్వారా గత నెలలో కాట్స్,చైర్స్, టేబుల్స్ (ఫర్నిచర్) ను వెల్డింగ్ వృత్తిలో నైపుణ్యం పొందిన గిరిజన యువతతో తయారు చేయించడం జరిగిందని కళాశాల యాజమాన్యం, అధికారులు ఎస్పీ వివరించారు. ఆ ఫర్నిచర్‌ను బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌కు, వెల్డింగ్ మిషన్స్, టూల్ కిట్స్‌ను వెల్డింగ్ ట్రైనీస్ కు ఈ రోజు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. అనంతరం ఐటిఐ కళాశాలలో మెకానికల్,ఎలక్ట్రికల్,ఫిట్టర్, తదితర విభాగాలను ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే సరైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని క్రమశిక్షణతో మెలిగితే జీవితంలో విజయం సాధిస్తారని సూచించారు. ఎలాంటి చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా మంచి స్నేహితులను ఏర్పరుచుకుని తాము నిర్దేశించుకున్న గమ్యం వైపు అడుగులు వేయాలని తెలిపారు. వృత్తి నైపుణ్యంతో జీవితంలో విజయం సాధించి ఎంతో మందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. జిల్లాలోని ఆదివాసీ,గిరిజన యువత అభివృద్ధి వరకూ పోలీస్ శాఖ కూడా అన్ని రకాలుగా కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిరా, కొత్తగూడెం డీస్పీ రెహమాన్ గారు, ఐ.టి.ఐ కాలేజీ ప్రిన్సిపాల్, డీఆర్‌డీఏ ఏపీఎం వెంకయ్య,ఐ.టీ.ఐ కాలేజీ స్టాఫ్, వెల్డింగ్ ట్రైనీస్ పాల్గొనటం జరిగింది.

# ఎస్ హెచ్ జీ సభ్యులకు ఇన్సూరెన్స్ తప్పనిసరి

## - డీఆర్‌డీవో విద్యాచందన

*కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:*



మహిళా సమాఖ్య సభ్యులు, వారి కుటుంబ సభ్యులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేసుకోవాలని డీ ఆర్ డీ ఏ జిల్లా అధికారిని విద్యచందన తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమాఖ్య సభ్యులకు ఎల్ డీ ఎం, ఎస్ బీ ఐ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ఇన్సురెన్స్ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...




ఇన్సూరెన్స్ ప్రతీ ఒక్కరికీ ఏదో ఒక సమయంలో ఉపయోగపడుతుందని, అనుకొని సంఘటనల వల్ల ఏదైనా జరిగితే కుటుంబానికి ఇన్సూరెన్స్ కొండంత అండగా ఉంటుందని అన్నారు. చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ , టేకులపల్లి మండలాల నుండి స్వయం సహాయక సంఘ సభ్యులు, వీవోఏలు అధిక సంఖ్యలో హాజరై పాలసీలు చేయించుకున్నారు. తొలుత డీఆర్‌డీవో తన బీమాను చేయించుకొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్ డీ ఎం రామిరెడ్డి , సెర్ఫ్ అదనపు డీ ఆర్ డీ ఓ తీ.నీలేష్ , ఈ డీ ఎం సైదేష్ , వివిధ బ్యాంకుల ప్రతినిధులు డీపీఎం లు, ఏపీఎంలు , ఓబీలు, సీసీ లు, వీ ఓ ఏ (గ్రామ దీపికలు), ఎఫ్ ఏ లు , తదితరులు పాల్గొన్నారు.



# అరుదైన ఆపరేషన్లకి నెలవుగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి

## - విరిగిన దవడకి శస్త్రచికిత్స చేసి అతికించిన వైద్యులు

*కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:*



సుమారు ఇరవై రోజుల కిందట పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామ నుండి చైతన్య ప్రకాష్ అనే వ్యక్తి తాపి పనులు చేస్తూ మూడవ అంతస్తు నుండి జారీ కింద పడగా దవడ బొక్క చితికి విరిగిపోయింది. తీవ్ర ఇబ్బందులతో పాల్వంచ ఆసుపత్రికి రాగా డాక్టర్ వంశీ కృష్ణ పరిశీలించి ఆపరేషన్ చేసి విరిగిన దవడ బొక్కను శస్త్రచికిత్స చేసి ప్లేట్స్ పెట్టి అతికించి భవిష్యత్తులో నమలడానికి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో మంచి చికిత్స అందించారు. నేడు దవడకి పెట్టిన అర్చ్ బార్స్ తీసేసి పరీక్షించి ఇంటికి పంపించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఇంత మంచి చికిత్స చేసినందుకు చైతన్య పాల్వంచ వైద్యులకు,వైద్య సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపాడు. జిల్లాలో ఇటువంటి ఆపరేషన్ ప్రభుత్వ ఆసుపత్రి లో చేయడం అరుదు.సుమారు లక్ష రూపాయలు విలువైన ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి రోగిపై భారం పడకుండా ఇతర ప్రాంతాలకు పంపకుండా స్థానికంగానే చికిత్స చేసిన వైద్యుడు డాక్టర్ వంశీ కృష్ణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ ప్రసాద్ , పాల్వంచ ఆసుపత్రి సిబ్బంది ని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు,జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్, డీసి హెచ్ ఎస్ రవి బాబు అభినందించారు.



# హైడ్రోజన్ సిలిండర్ పేలి ఆర్టీజన్‌మృతి

*పాల్వంచ క్రైం, జూన్ 27 - ప్రభాతవార్త:* పాల్వంచ కేటీపీఎస్ కేఉటీపీఎస్ 5వ దశ 9వ యూనిట్‌లో టర్బైన్ ఓవరాల్ పనులు చేస్తుండగా హైడ్రోజన్ సిలిండర్ పేలడంతో ఆర్టిజన్ కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి... పాల్వంచలోని ప్రశాంత్‌కాలనీలో నివాసం ఉంటున్న ముద్రబోయిన సుబ్బారావు (45) కేటీపీఎస్ 5వ దశలోని 9వ యూనిట్‌లో ఆర్టిజన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రోజువారి విధుల్లో భాగంగా టర్బైన్ వద్ద హైడ్రోజన్ సిలిండర్ క్యాప్ బిగిస్తున్న సమయంలో ఒక్కసారిగా క్యాప్ ఊడిపోయింది. దీంతో హైడ్రోజన్ సిలిండర్ పేలింది. ఆ సమయంలో సిలిండర్ వచ్చి ఆర్టిజన్ సుబ్బారావును బలంగా తాకింది. దీంతో పనిప్రదేశంలో కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన అధికారులు వెంటనే కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అప్పారావు మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.




# న్యాయవాదులకు అవగాహనా తరగతులు

*ఖమ్మం లీగల్ ప్రభాతవార్త*

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ( ఐఏఎల్) ఆధ్వర్యంలో న్యాయవాదులకు అవగాహన తరగతలను మధిర పట్టణంలో ఉన్న రిక్రియోషన్ క్లబ్ లో శనివారం 5 జులై 2025 న ఉదయం 10. 30 గంటలకు అవగాహనా తరగతులు నిర్వహించనున్నట్లు, ఈ అవగాహనా తరగతులు ఆర్ట్ అఫ్ క్రాస్ ఎగ్జామ్మినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్ పైన, ప్రొఫెషనల్ ఏథిక్స్ మరియు కొత్త క్రిమినల్ మేజర్ యాక్ట్ పైనా తరగతులు నిర్వహిస్తామని, ఈ తరగతులను బోధించటానికి తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్ర కుమార్ పాల్గొంటారని ఐఏఎల్ అధ్యక్షుడు షేక్ లతీఫ్, కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

# ఆపద మిత్ర, వాలంటీర్స్ అవగాహన సదస్సు

*ఖమ్మం కార్పొరేషన్ జూన్ 27 ప్రభాతవార్త.*



ఖమ్మం కార్పొరేషన్ 46 డివిజన్ జూబ్లీ క్లబ్ నందు ఆపదమిత్ర , వాలంటీర్స్ తో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ .. గత సంవత్సరం వచ్చిన మున్నేరు వరద కారణంగా ఎప్పుడు లేని విధంగా ఎన్నో కుటుంబాలు తీవ్ర అవస్థలు పడ్డాయని ఈసారి అటువంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు చేపడుతుందని అందులో భాగంగా మన డివిజన్ పరిధిలో ఈ వర్షాకాలం వానలు అధికంగా కురిసి ఒకవేళ మళ్లీ మున్నేరు వరద ఉప్పొంగి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడితే తీసుకోవాల్సిన చర్యల గురించి ఆపద మిత్రులు మరియు డివిజన్ లోని వాలంటీర్స్ తో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ప్రభుత్వం సూచనల ప్రకారం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సహాయకరంగా ఉండాలని వాలంటీర్లకు సూచించారు. ఆపద మిత్రులు వరదల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో శిక్షణ తీసుకొని సిద్ధంగా ఉన్నారని వివరించారు . ఈ కార్యక్రమంలో విదీళినీ బృందం సభ్యులు పాల్గొని ప్రజలు ఒకవేళ వరదలు వచ్చినచో ప్రాణ రక్షణకు అదే విధంగా ఆస్తి రక్షణకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ఏ విధమైన జాగ్రత్తలు పాటించాలో సవివరంగా వివరిస్తూ చూపించారు. అదేవిధంగా అధికారులకు వర్షాకాలం దృశ్యా మురుగునీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న కాలువలని శుభ్రపరచాలని, విద్యుత్ తీగలకు తాకుతూ ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కార్పొరేటర్ సూచించారు. ప్రజారోగ్యం దృశ్యా ఫాగింగ్ మరియు బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరదల ప్రత్యేక అధికారి టిపియస్ తేజస్విని, టిపిబిఓ ప్రవీణ్, వార్డ్ ఆఫీసర్ ఉపేందర్, జవాన్ శ్రీనివాస్ , ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న కార్పొరేటర్ చామకూరి

*ఖమ్మం కార్పోరేషన్ జూన్ 27 ప్రభాతవార్త.*

ఖమ్మం కార్పొరేషన్ 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లోని సైడ్ డ్రైనేజీలు మరియు డ్రైనేజీ పక్కన గడ్డి మొక్కలను పారిశుద్ధ్య కార్మికుల చేత శుభ్రం చేయిస్తూ ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డివిజన ప్రజలకు సూచించడం జరిగింది డివిజన్ కార్పొరేటర్ ఉదయం ఆరు గంటలకే డివిజన్లో తిరుగుతూ పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. వర్షాకాలం సమీపించడంతో డెంగు మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు . జనవాసాల మధ్య మురికి గుంటలు ఉండకుండా ఎప్పటికప్పుడు కార్మికుల చేత శుభ్రపరుస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి ్ర , తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ మణుగూరు మండల, పట్టణ కార్యదర్శులుగా జక్కుల, దుర్గ్యాల

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 ః

సీపీఐ మణుగూరు మండల, పట్టణ నూతన కార్యదర్శులుగా జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్‌లను ఎన్నుకున్నారు. ఈ నెల 26న జరిగిన సీపీఐ మణుగూరు మండల, పట్టణ 21వ మహాసభలో నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన మండల కార్యదర్శిగా జక్కుల రాజబాబు, సహాయకార్యదర్శులుగా యడారి రమేష్, వేర్పుల నరేష్‌లను ఎన్నుకోగా.. మరో 60మంది కౌన్సిల్‌సభ్యులు, మరో 21మందితో కార్యవర్గ ఎన్నిక జరిగినట్లు తెలిపారు. నూతన మణుగూరు పట్టణ కార్యదర్శిగా దుర్గ్యాల సుధాకర్, సహాయకార్యదర్శులుగా చింతల దశరథం, తోట రమేష్‌లను ఎన్నుకోగా.. మరో 60మందితో పట్టణ కౌన్సిల్, 11మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.షాబీర్‌పాషా, రాష్ట్రకార్యవర్గసభ్యులు బి.అయోధ్య, పినపాక నియోజకవర్గ సెక్రెటరీ సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి, జంగం మోహన్‌రావు, ఆర్.లక్ష్మీనారాయణ, ఎస్కే.సర్వర్, వై.రాంగోపాల్, గద్దం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 30న ఛలో పూసుగూడెంను జయప్రదం చేయాలి

**- మణుగూరు మండల, పట్టణ బీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్**



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 ః

ఈ నెల 30న నిర్వహించనున్న ఛలో పూసుగూడెం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మణుగూరు మండల, పట్టణ బీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక బీఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. అశ్వాపురం మండలం నుంచి సీతారామా ప్రాజెక్టు ద్వారా సాగునీటిని భద్రాద్రికొత్తగూడెం జిల్లా రైతాంగానికి ఇవ్వకుండా పక్క జిల్లాకు సాగునీటిని తరలించడాన్ని నిరశిస్తూ ఈ నెల 30న ములకలపల్లి మండలం, పూసుగూడెం గ్రామంలోని సీతారామా ప్రాజెక్టు పంప్‌హౌస్ వద్ద నిరసన, ఆందోళన కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పిండప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణంలోని బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధసంఘాల నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో ముద్దంగుల కృష్ణ, ఎడవల్లి వెంకటయ్య, ప్రభుదాస్, అక్కి నర్సింహారావు, వేర్పుల సురేష్, జావిద్, కంబంపాటి ఎను, బోశెట్టి రవి, ఎండీ మూస, మడి వీరన్నబాబు, సకిని బాబూరావు, ఉప్పుతల రామారావు, బర్ల సురేష్, తురక రామకోటి, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**- ప్రభుత్వ వైద్యులు మదు**

పినపాక ప్రభాతవార్త, జూన్ 27:



వర్షాకాలంలో పరిసరాలలో మురుగునీరు చేరి దోమలు కుట్టడం వలన ప్రభలే సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని పినపాక ప్రభుత్వ వైద్యులు మధు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. మండల కేంద్రంలో, గోపాల్రావు పేట, తోగూడెం గ్రామాల్లో నిర్వహిస్తున్న డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో ఆయన శుక్రవారం పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన భాగంగా మాట్లాడుతూ ప్రజల నివాస పరిసరాలలో మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి వాటి వలన వచ్చే అనారోగ్య ఇబ్బందుల గురించి ప్రజలకు తెలిపారు. దోమల లార్వాను గుర్తించి నిర్మూలించాలని స్థానికులకు అవగాహన కల్పిస్తూన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి

**- సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: సిఐటియు**

కరకగూడెం, ప్రభాతవార్త:

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు కొమరం కాంతారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పాకులాడుతూందన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలతో కార్మికులకు కనీస వేతనం చట్టం అమలు కావట్లేదని ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ 12 గంటల నుంచి 18 గంటల పని చేయాలని కార్మికుల శ్రమను దోచుకునే విధంగా చట్టాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రామ పంచాయితీల కార్మికులకు పెండింగ్ లేకుండా నెలవారి వేతనాలను అందించేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని చెప్పి ఇప్పటికే రెండు నెలల వేతనం పెండింగ్లో ఉందని గ్రామపంచాయతీలో తగినంత సిబ్బంది లేక పారిశుద్ధం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉండేలా తయారవుతుందని, వర్షాకాలం సమీపిస్తున్న వేళ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని, జీవో నెంబర్ 51 సవరించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని , గ్రీన్ అంబాసిడర్ లాగా పనిచేసిన వారికి పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సమ్మెకు సంబంధించిన నోటీసు సమస్యలతో వినతి పత్రం మండల పంచాయితీ అధికారి మారుతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గుమ్మడవెల్లి కృష్ణ ,ఉప్పలి సాంబశివరావు, ధనంజయ్, రమేష్, సాంబశివరావు, ప్రశాంత్ ,శ్రీను, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలబడటమే నిజమైన సేవ

**- ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు**

**- ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**- వలస ఆదివాసీలకు దోమతెరలు పంపిణీ**

కరకగూడెం, ప్రభాతవార్త:




పేదలకు అండగా నిలబడటమే నిజమైన సేవని ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఖీప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్ఖీసభ్యులు, కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో కరకగూడెం మండలంలోని అశ్వాపురంపాడ్ వలస ఆదివాసీ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలోని సుమారు 50 కుటుంబాలకు దోమ తెరలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ విధిగా దోమ తెరలను ఉపయోగించుకుంటూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. అంతేకాకుండా సేవా స్ఫూర్తితో ముందుకు సాగుతూ సమాజంలోని పేదలకు, అభాగ్యులకు అండగా నిలవడానికి అందరికి అవకాశం ఉందని కాబట్టి సేవాగుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అలాగే పేద గిరిజనుల ఆరోగ్య రక్షణలో భాగంగా ప్రజల అవసరాలను సీజనల్ వారీగా గుర్తిస్తూ విశిష్ట సేవలందిస్తున్న ఫౌండేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు సోందుపాషా మాట్లాడుతూ..ఆపదలో ఉన్నవారికి చేయూతనివ్వడంలో ఉన్న ఆనందం మరెందులోనూ లేదని దోమ తెరలతో ఆరోగ్యానికి భరోసా అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తమ ఫౌండేషన్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై పీవీఎన్ రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మణుగూరు మున్సిపాలిటీలో హెల్త్‌క్యాంప్


మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 ః



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం వద్ద శుక్రవారం హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో మున్సిపాలిటీ సిబ్బందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం టీజీ టీడబ్ల్యూ యూఆర్‌జేసీ (బాలికల) లంకమల్లారం, ఎంజే పీటీబీసీ(బాలుర) రెసిడెన్షియల్స్ నందు హెల్త్‌క్యాంప్ నిర్వహించి పిల్లలకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిషాంత్‌రావు, డాక్టర్ సంకీర్తణ, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ డైరెక్టర్(పా)ను కలిసిన ఏఐటీయూసీ నాయకులు


మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 ః



సింగరేణి సంస్థ డైరెక్టర్(పా) గౌతమ్‌పోట్రును మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచి నాయకులు కలిసినట్లు శుక్రవారం తెలిపారు. ఇటీవల మణుగూరు ఏరియా పర్యటనకు విచ్చేసిన డైరెక్టర్(పా)ను ఏరియా జీఎం ఛాంబర్‌లో కలిసి ఏరియాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, ఎంవీ రామనర్సయ్య, మేకల ఈశ్వరరావు, శనిగారపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ డైరెక్టర్(పా)ను కలిసిన నాగెల్లి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 ః



మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం(టీబీజీకేఎస్) బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) గౌతమ్‌పోట్రును కలిసినట్లు శుక్రవారం తెలిపారు. ఇటీవల మణుగూరు ఏరియా పర్యటనకు విచ్చేసిన డైరెక్టర్(పా)ను ఏరియా జీఎం కార్యాలయంలో కలిసి ఏరియా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తాం

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి**

**దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**కాటారం ప్రభుత్వ**

**పాఠశాలలో లైబ్రరీ ప్రారంభం**

*కాటారం, జూన్ 27, ప్రభాతవార్త*



ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించి, సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ప్రాథమిక పాఠశాలలకు సిఎస్ఆర్ నిధుల ద్వారా విద్యార్థుల కోసం 600 డ్యూయల్ డెస్క్ బెంచీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలకు కావలసిన అవసరాలు గురించి మంత్రి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా రెండు జతల బట్టలు, పుస్తకాలు, అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచేందుకు మొట్టమొదటి సారిగా కాటారం మండలం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను, ఉపాధ్యాయులను సంక్రాంతి, దసరా సెలవుల్లో హైదరాబాద్, ఢిల్లీ లాంటి నగరాలకు తీసుకువెళ్ళే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలను తలదన్నేలా విద్యార్థులు విద్యను అభ్యసించాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడాలని చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని మంత్రి ఆకాంక్షి ంచారు.జిల్లా, మండల స్థాయి విద్యా శాఖ అధికారులు ప్రతి పాఠశాలను పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు, అవసరాలు గురించి తెలుసుకొని నివేదికలు అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అధునాతంగా తీర్చి దిద్దడానికి సహకరించాలని ఆదేశించారు.కాటారాం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల అధ్యాపకులు కోరిన విధంగా ప్రహరీ గోడ పునర్నిర్మాణం, సైన్స్ ల్యాబ్ కెమికల్స్ ను అందిస్తామని అన్నారు. లైబ్రరీ లో పుస్తకాలు, బెంచీలు, కంప్యూటర్ లను సమకురుస్తామని మంత్రి తెలిపారు.హై స్కూల్ లలో కూడా డ్యూయల్ డెస్క్ బెంచీలు అందించడానికి విద్యాశాఖ అధికారులు నివేదిక ఇవ్వాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యవర్గాల ఏర్పాటు

**పార్టీ సంస్థాగత నిర్మాణంలో**

**చిత్తశుద్ధితో పనిచేయాలి..**

**కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న**

**సంక్షేమ పథకాలను ప్రజల్లోకి**

**బలంగా తీసుకువెళ్లాలి..**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ**

**మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**స్థానిక ఎన్నికలవేళ నాయకులకు**

**నామినేటెడ్ పోస్టులు**

**దక్కే అవకాశం..!**

*కాటారం, జూన్ 27, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్లో మండల సంస్థాగత ఎన్నికల సన్నాహాక సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. జిల్లా డీసీసీ అధ్యక్షులు, ట్రేడ్ ప్రమోషన్ కమిషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి , జిల్లా పరిశీలకులు లింగాజి మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటారం మండలనికి చెందిన మండల అధ్యక్షుల, గ్రామ శాఖ అధ్యక్షుల, నామినేటెడ్ పదవుల ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరించిన మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, కూడ చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి జిల్లా పరిశీలకులు లింగాజి ఉన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ..పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యాచరణలో భాగంగా మండల స్థాయి నుంచి పిసీసీ దాకా కార్యవర్గాలను ఏర్పాటు చేస్తుందన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు జరగబోతున్నాయని, వేల మంది కార్యకర్తలకు పదవులు దక్కే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, పిసిసి సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిటూరి మహేష్ గౌడ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, మహిళా నాయకురాలు అయిత శకుంతల, కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ సదస్సులో ప్రాజెక్టును ప్రదర్శించిన లక్నెపెల్లి హైస్కూల్ ఉపాధ్యాయుడు

*నర్సంపేట, జూన్ 27, ప్రభాతవార్త*



జాతీయ విద్య పరిశోధన శిక్షణ మండలి ఉపాధ్యాయ విద్యా విధానం అనే అంశంపై దేశ రాజదాని న్యూడిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో లక్నెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు శంకరబత్తుల సత్యం తన ప్రాజెక్టును పరిరక్షించారు. విద్యలో వినూతన పద్ధతులు ప్రయోగాలు ప్రాజెక్టులు అనే అంశంపై తను రాసిన అకాడమిక్ అచ్చివ్‌మెంట్ అండ్ ప్రొఫెషియెన్సి ఇన్ లాంగ్వేజ్ అండ్ డిస్కోర్సెస్ అనే అంశంపై తన ప్రదర్శన చేశారు. విద్యార్థులకు ఆంగ్లబాష నైపుణ్యాలను, డిస్కోసెస్‌ను పెంపొందించుటకు పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 26, 27న బోధన శాలకు సంబంధించిన విషయాలను ఆయన జాతీయ స్థాయిలో విశ్లేషించారు. గతంలో 2019-20 విద్యా సంవత్సరంలో కూడా తన ప్రాజెక్టు అయిన ప్రత్యామ్నాయ బోధన పద్దతుల పరిశోధకుడు అనే అవార్డును జాతీయ విద్య పరిశోధన శిక్షణ మండలి విద్యా విభాగం నుండి అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా సత్యంను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాధురి, ఉపాధ్యాయులు అభినందించారు.

# కేయూ స్నాతకోత్సవ ఏర్పాట్లకు దశ దిశా నిర్దేశం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 27 ప్రభాతవార్త :*



23 వ స్నాతకోత్సవానికి దశ, దిశా నిర్దేశనం చేసిన వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి", జూలై 7వ తేది (సోమవారం) జరుగు కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవానికి సంబందించిన ఏర్పాట్లను రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల సమక్షంలో వివిధ కమిటీ కన్వీనర్, కో కన్వీనర్‌లతో కలిసి సమీక్షించారు. స్టీరింగ్ కమిటీ ఇందులో ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య టి.మనోహర్, ఆచార్య పి.వరలక్ష్మీ, ఆచార్య ఎన్.వాసుదేవ రెడ్డి, ఆచార్య రాజేందర్ కట్ల ఉన్నారు. అదేవిధంగా సెనెట్ మీటింగ్, ప్రోటోకాల్ కమిటీలో కన్వీనర్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, కో కన్వీనర్‌గా డాక్టర్ జి.మంజుల, డైస్, ఇంటీరియర్, డెకరేషన్ కమిటీ కన్వీనర్ ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, కో-కన్వీనర్‌గా ఆచార్య టి. సవిత జ్యోత్స్న, గెస్ట్ సీటింగ్ కమిటీలో కన్వీనర్‌గా ఆచార్య వై.నరసింహరెడ్డి, కో కన్వీనర్‌గా డాక్టర్ కే. అయిలయ్య, గోల్డ్ మెడల్ సీటింగ్ కమిటీ కన్వీనర్ గా ఆచార్య సి.జే. శ్రీలత, డాక్టర్ ఆర్. భారవి శర్మ,సీటింగ్ కమిటీలో ఆచార్య జి.షమిత, డాక్టర్ కే. మమత, హాస్పిటాలిటీ కమిటీ కన్వీనర్‌గా ఆచార్య వై.వెంకయ్య, కో-కన్వీనర్‌గా డాక్టర్ ఎల్.పి. రాజ్ కుమార్, ప్రెస్, పబ్లిక్ రిలేషన్స్ కమిటీ కన్వీనర్‌గా ఆచార్య ఎం.ఇస్తారి, కో-కన్వీనర్‌గా డాక్టర్ డి.రమేష్, డ్రింకింగ్ వాటర్ కమిటీ కన్వీనర్‌గా ఆచార్య ఈసం నారాయణ, డాక్టర్ బి.లలితకుమారి, ఎంట్రీ కమిటీ కన్వీనర్‌గా డాక్టర్ పి. శ్రీనివాస్, కో-కన్వీనర్‌గా డాక్టర్ ఈ.హరికృష్ణ, పార్కింగ్ కమిటీ కన్వీనర్‌గా ఆచార్య ఎన్. ప్రసాద్, కో కన్వీనర్‌గా డాక్టర్ వి. రాము, గోల్డ్ మెడల్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ కన్వీనర్ గా ఆచార్య పి.శ్రీనివాస రావు, డాక్టర్ ఆర్. మేఘనరావు ఉనట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం వెల్లడించారు. వివిధ కమిటీల బాధ్యతలు, పనులను పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల పవర్ పాయింట్ ద్వార వివరించారు.

# కేయూ పాలకమండలి సభ్యుల దిష్టిబొమ్మ దగ్ధాన్ని అడ్డుకున్న పోలీసులు

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 27 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవన్ ముందు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు) ఆధ్వర్యంలో శుక్రవారం కేయూ పాలకమండలి సభ్యుల దిష్టిబొమ్మ దగ్ధంకు యత్నించగా కేయూ పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ భూములను యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కి ఇవ్వకూడదని ఇప్పటికే యూనివర్సిటీ భూములు కబ్జాలకు గురైనవని విద్యార్థులు హాస్టల్ లో ఒక రూమ్‌లో నలుగురు నుండి ఐదుగురు ఇబ్బంది పడుతూ ఉంటున్నారని, వీరికి నూతన బిల్డింగు కట్టవలసి ఉంటుందని, బీటెక్ గర్ల్స్ కాలేజీకి సొంత బిల్డింగ్ లేదని, వారికి కొత్త బిల్డింగ్ కట్టాలని, రానున్న కాలంలో కొత్త కోర్సులు వస్తే నూతన బిల్డింగ్ కట్టవలసిన అవసరం ఉంటుందని, ఇతర అవసరాల కోసం యూనివర్సిటీ భూమి కేటాయించితే మరి రానున్న కాలంలో యూనివర్సిటీ విద్యార్థులకు కొత్త బిల్డింగులు కట్టడానికి భూములు ఉండవన్నారు. కాకతీయ యూనివర్సిటీ చట్టాల ప్రకారం యూనివర్సిటీ భూములు యూనివర్సిటీ అవసరాలకు కేటాయించాలని చెపుతున్నా ఈ పాలక మండలి సభ్యులు రాజకీయ నాయకుల అతీతంగా ఉంటూ ఇతర అవసరాల కొరకు కేటాయించడం సరైన చర్య కాదని, తక్షణమే వారు 15ఎకరాల భూమి కేటాయించిన ఆమోదాన్ని వెనక్కి తీసుకోవాలని లేనియెడల యూనివర్సిటీలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు రాజేష్, వంశీ, కేశవ, అశోక్, రామ్, సూర్య, నరసింహ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన పోలీస్‌లు

అశ్వారావుపేట రూరల్, జూన్ 27 ప్రభాతవార్త:

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపధ్యంలో రైతులు పెద్ద ఎత్తున విత్తనాలు కొనుగోలు చేస్తున్న క్రమంలో నకిలీ విత్తనాలకు తావివ్వకుండా పఠిష్ట చర్యల్లో భాగంగా పోలీస్‌లు విత్తన దుకాణాలను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం మండలంలోని వినాయకపురం లో గల సిరి ఫెర్టిలైజర్స్, రైతుమిత్ర సీడ్స్‌ల యొక్క స్టాక్ రిజిస్ట్రర్‌లను సిఐ నాగరాజు నేతృత్వంల తనిఖీ చేశారు. రైతు సోదరులు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి, ఎవరైనా నకిలీ విత్తనాలు లేదా అధిక ధరలకు అమ్మడం వంటి అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ సిఐ తెలిపారు. ఈ



కార్యక్రమంలో అశ్వారావుపేట ఎస్ఐ అఖిల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది గంటల పని విధానాన్ని ఆమోదం తెలపడం దురదృష్టకరం

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్**

దమ్మపేట, జూన్ 27 ప్రభాతవార్త:

10గంటల పని విధానం కై తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలపటం దురదృష్టకరమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో సిఐటియు అనుబంధ వివోఏల సంఘం జ్యూలై 9న తలపెట్టిన సమ్మె నోటీసు ఏపిఎం వినోద్ క్రాంతికి అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల అమలుకు వస్తే రాత్రి వీధుల్లో మహిళలు పనిచేయాలని నిర్ణయించడం సరికాదని అన్నారు. కోడ్‌ల సాకుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠినతరం చేయడం కార్మిక సంఘాలను రద్దు చేయడం దారుణమని అన్నారు. 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, బకాయి ఉన్న శ్రీనిధి ఇన్సెంటివ్



వెంటనే గ్రామ సంఘాలకు ఇవ్వాలని, గ్రామ సంఘం నుండి రూ.3 వేల వేతనం తో పాటు ప్రతి గ్రామ సంఘానికి నెట్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ హామీ మేరకు రూ.20వేల వేతనం పెంచాలని, వివోఏలకు రూ.20 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మురారి, రఘు, కొప్పుల శ్రీను, అరుణ, శ్రీలత, భద్రమ్మ, పద్మ, చెన్నమ్మ, శ్రీదేవి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌ను సన్మానించిన వాసవిక్లబ్ బాద్యులు

అశ్వారావుపేట రూరల్, జూన్ 27 ప్రభాతవార్త:

ప్రమోషన్‌పై వచ్చి అశ్వారావుపేట మున్సిపాలిటీ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన బాణోత్ నాగరాజును అశ్వారావుపేట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. స్థానిక కార్యాలయంలో కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న వాసవిక్లబ్ జోన్ ఛైర్ పర్సన్ శీమకుర్తి సుబ్బారావు, క్లబ్ అధ్యక్షుడు బాల గంగాధర్, సమయమంతుల మోహన గంగాధర్, దూపకుంట్ల శ్రీనివాసరావులు



శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిరుపేద లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందిస్తాం..

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- మారుమూల గ్రామాల అభివృద్ధికి మరింత కృషి**

**- పంచాయతీ రాజ్ గ్రామీన అభివృద్ధి మహిళ శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

చర్ల, జూన్ 27,( ప్రభాతవార్త ) :

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇది ప్రజా ప్రభుత్వం అని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లబ్ధిదారులు ఎవరైనా నిరుపేదలు ఉంటే వారు మండల అధికారుల దృష్టికి తీసుకుని వస్తే డిఆర్ డిఏ ద్వారా నిరుపేలకు ఆర్థిక సాయం అందిస్తామని తిరిగి ప్రభుత్వం ఇచ్చే నగదును జమ చేసుకోవడం జరుగుతుందని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం చర్ల మండల కేంద్రంలో అమె పర్యటించారు.మొదట రైస్ పేట ఏరియాలో నూతనంగా నిర్మించిన చింతా ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించారు అక్కడ నుండి లక్ష్మీకాలనీ నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం రైతువేదికలో జరిగిన ఇందిరమ్మ లబ్ధిదారుల పట్టాల పంపిణీలో పాల్గొని లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేసారు.అనంతరం అమె ప్రసంగించారు.ఇందిరమ్మ లబ్దిదారులు మద్యవర్తిలను నమ్మి మోసపొవద్దని చర్ల వెంకటాపురం మండలాల్లోని అనేక గ్రామాలు అభివృద్ధి చాలా వెనుబడి ఉన్నాయని ఇక్కడ ఇంకా పూరి గుడిసెలో నివసిస్తున్నారని ఇక మన ప్రభుత్వం లో ఇళ్లు లేని వాళ్లు అంటు



ఉండమని మూరుమూల గ్రామాల అభివృద్ధికి మరింత కృషిచేస్తామని అన్నారు.త్రాగునీరు విద్యా వైద్యం వంటి మౌళిక వసతుల కల్పనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.త్రాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మెడికుంట ప్రాజెక్ట్ నిర్మాణానికి కృషిచేస్తామని అన్నారు.అనంతరం ఎంపి పోరిక బలరామ్ నాయక్ మట్లాడుతూ ఏజన్సీ ప్రాంత అభివృద్ధి కి ఎంతో కృషిచేసామని ఈ ప్రాంతంపై తనకు పూర్తి అవగాహన ఉందని త్వరలో ఈ ప్రాంతంలో మరోసారి పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని అన్నారు.ఎంఎల్ ఏ వెంకట్రావు మాట్లాడుతూ చర్లలో సిహెచ్ సీ నూతన భవణం మంజురైందని త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు.నియోజకవర్గం లో సుమారు 3500 ఇళ్లు మంజూరు అయ్యాయని సీతక్కతన నియోజకవర్గానికి అదనంగా వెయ్యి ఇళ్ల మంజూరు కృషిచెయ్యాలని అన్నారు. మంత్రి పర్యటన సందర్భంగా ఎటువంటి అలజడులు అస్కారం లేకుండా సిఐ రాజువర్మ ఎస్.ఐ లు నర్సిరెడ్డి కేశవ్ ల అధ్వర్యంలో పకడ్బందిగా బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్ పి సిఈవో నాగలక్ష్మి ఆర్.డివో దామోదర్ రావు తహసీల్దారు శ్రీనివాసరావు ఎంపిడివో ఈదయ్య ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మజీద్ కమిటీ సదర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎస్డి రసూల్

చంద్రుగొండ ప్రభాతవార్త:

తిప్పనపల్లి గ్రామంలోని కౌసర్ మజీద్ కమిటీ అధ్యక్షుడు



(సదర్)గా గ్రామానికి చెందిన సయ్యద్ రసూల్‌ను గ్రామంలోని ముస్లింలందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతోపాటు గౌరవ అధ్యక్షులుగా సయ్యద్ అబ్దుల్ అలీమ్, షేక్ అజీమ్, నాయబ్ సదర్‌గా షేక్ బాషార్, సెక్రటరీగా సయ్యద్ అజారుద్దీన్, జాయింట్ సెక్రటరీగా షేక్ ఆరిఫ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




## జ్యూలై 8న అరుణాచలంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు

**- పెద్దలకు రూ.5వేలు, పిల్లలకు రూ.2510**

**- సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి**

అశ్వారావుపేట రూరల్, జూన్ 27 ప్రభాతవార్త:



సత్తుపల్లి డిపో నుండి జ్యూలై 8న అరుణాచలం కు సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం అశ్వరావుపేట బస్టాండులో అరుణాచలగిరి ప్రదక్షిణకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. జ్యూలై 8 సాయంత్రం ఏడు గంటలకు సత్తుపల్లి డిపో నుండి అరుణాచలం కు సూపర్ లగ్జరీ 2బి2 పుష్ బాక్ బస్సు బయలుదేరి మార్గమధ్యంలో కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనానంతరం జ్యూలై 10వ పౌర్ణమి రోజు అరుణాచలం చేరుకుంటుంది అని అన్నారు. అరుణాచలంలో గిరి ప్రదక్షణ అనంతరం తిరిగి సత్తుపల్లి బస్సు బయలుదేరుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. పెద్దలకు చార్జి రూ.5వేలు గాను, పిల్లలకు చార్జీ రూ.2510 గా నిర్ణయించినట్లు ఆమె వివరించారు. ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ కొరకు టిఎస్ఆర్‌టసిలో లాగిన్ అయ్యి 99599 సర్వీస్ ద్వారా టికెట్లను పొందవచ్చునని అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు. మరిన్ని వివరాలకు 9866619189, 9542698518 సంప్రదించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి గారితో పాటు విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, అశ్వారావుపేట కంట్రోలర్ ఆర్‌విరావు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఛలో పూసుగూడెం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

దమ్మపేట, జూన్ 27 ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని ములకలపల్లి మండలంలోని పూసుగూడెం సీతారామ ప్రాజెక్టు వద్ద బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుపిలుపు మేరకు, నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆదేశాల మేరకు పార్టీ ఆధ్వర్యంలో జూన్ 30న కాంగ్రెస్ ప్రభుత్వంనికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసన కార్యక్రమంను జయప్రదం చేయాలని దమ్మపేట బిఆర్ఎస్ మండల కార్యదర్శి దొడ్డా రమేష్ పిలుపునిచ్చారు. ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ సాగునీరు భద్రాద్రి జిల్లాకు అందించకుండా ముందుగా పక్క జిల్లాలకు తరలించుకొని పోవుచున్న తరుణంలో ముఖ్యమంత్రి, మంత్రులు ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద హెలికాప్టర్ లో వచ్చి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి హంగు ఆర్భాటాలతో ప్రాజెక్టును ప్రారంభించారన్నారు. కానీ ఇప్పటివరకు సీతారామ ప్రాజెక్టు నుండి జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందలేదని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనమని అన్నారు. కావున ఎక్కడైతే ఈ చేతకాని ముఖ్యమంత్రి ప్రాజెక్టును ప్రారంభించినాడో అక్కడ నిరసన తెలియజేస్తూ అక్కడే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పిండప్రదానం చేస్తున్నామని అన్నారు. ఇలాగే ఈప్రభుత్వం మొండి వైఖరిని కొనసాగిస్తే జిల్లా రైతుల పక్షాన సామాన్య ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. కావున 30న జరిగే చలో పూసుగూడెం కార్యక్రమానికి మండలంలోని బిఆర్‌యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాలు ఉండాలి

కారేపల్లి జూన్ 27 ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలనిత్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేయాలని మాదారం మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నారు. మండల పరిధిలోని మాదారం గ్రామపంచాయతీలో 30 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన వారు వీలైనంత ఇంటి నిర్మించే స్థలాన్ని ముందు చదును చేసి సిద్ధంగా ఉంచాలని.. త్వరగా ఇంటి నిర్మాణం పనులు మొదలుపెట్టాలని సూచించారు. నిర్దేశిత



కొలతల ప్రకారం ఇంటి నిర్మాణం చేయాలని.. ఏమైనా సందేహాలు ఉంటే హౌసింగ్ ఏఈని సంప్రదించాలని తెలిపారు. ఇంటి నిర్మాణం కోసంఏ విధంగా ఇల్లు నిర్మించుకోవాలి అనే విషయం తెలియజేస్తూ 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా 600 చదరపు అడుగులు మించకుండా ఇల్లు నిర్మాణం చేసుకోవాల్సి ఒదిగా కోరారు.. ముగ్గుపోసే ముందు తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శి తోటి సంబంధిత యాప్లో ఫోటోలు తీసి అప్లోడ్ చేసిన పిదపనే డబ్బులు పడటానికి వీలవుతుందని అన్నారు. ఇల్లు నిర్మాణంఅర్హులైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసిన వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారులు అప్పులు చేయకుండా మంజూరైన పైకంతో నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులుఅజ్మీర ఉమారాణి కిలారీ లక్ష్మి ౖ బట్టు నరసయ్య భూతం రామచందర్ బానోత్ నగేష్ కాసాని లక్ష్మీ ౖనారాయణ అజ్మీర్ మంగ్యతుమోజు రామ్మూర్తి బట్టు సంగయ్య పోతన బోయిన రవి గుర్రం కిట్టు బానోత్ కోటేష్ నాగేశ్వరరావు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఆయిల్ ఫామ్ సాగుకి మొగ్గు చూపుతున్న రైతులు

కొణిజర్ల జూన్ 27 ప్రభాత వార్త:

మండల పరిధిలోని రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపుతున్నారని స్థానిక కొణిజర్ల మండల వ్యవసాయ అధికారి దొడ్డిగార్ల బాలాజీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో తుమ్మల పల్లి గ్రామంలో రైతు బండారు నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ సాగుని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూవ్యవసాయ శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు మంచి గిట్టుబాటు అవుతుందని, మొదటి మూడు సంవత్సరాలు అంతర పంటలు సాగు చేసుకోవచ్చునని ప్రభుత్వం తరుపున వ్యవసాయ శాఖ ప్రచారం చేయడం ద్వారా,కొణిజర్ల మండలం రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపుతున్నారని, ప్రస్తుత వాతావరణం పరిస్తుతుల దృష్ట్యా రైతులు పంట మార్పిడి కోరుకుంటున్నారని,ఆయిల్ ఫామ్ సాగు వలన చీడ పీడలు తక్కువ, కోతుల వలన నష్ట భయం ఉండదని, ఒక ఎకరం వరి కి వాడే నీరు ఆయిల్ ఫామ్ కు రెండు ఎకరాలకు ఉపయోగ పడడం, తద్వారా నీటి అదా కూడా అవుతుందని,గత,ప్రస్తుత సంవత్సరం మిరప పంట వేసిన రైతులు గిట్టుబాటు ధర లేక తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోయినారని, మళ్ళీ మిరప పంట వెయ్యటానికి రైతులు ముందుకు రావటం లేదని, దానికి బదులుగా ఆయిల్ ఫామ్ పంటను సాగుకి ముందుకి వస్తున్నారని, ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవటం వలన నెల వారి ఆదాయం వస్తుందని, వివరాలు ఇలా.. ఒక ఎకరాకు ఆయిల్ ఫామ్ సాగుకి కావలిసిన మొక్కలు 57,ఒక్కో మొక్క ఖరీదు 193,రూపాయలు,మొత్తం ఒక ఎకరాకు మొక్కల ఖర్చు 11001,ప్రభుత్వం సబ్సిడీ 9861, రైతు వాటా 1140 ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తం లో రైతుకి సబ్సిడీ ఇస్తున్నపుడు రైతులు ముందుకు వచ్చి నీటి అవకాశం వున్న ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవాలని కోరి, ఆయిల్ ఫామ్ సాగు చేసే




ప్రతి రైతుకి ప్రభుత్వం సబ్సిడీ మీద డ్రిప్ ఇరిగేషన్ కూడా ఇస్తుందని, ఓసి, ఓగి రైతులకి 100 శాంతం సబ్సిడీ, ఇతరులకు 90 శాంతం సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుంది ఎవరైనా సన్నా చిన్న కారు రైతులు ఒక కుటుంబం లో 5 ఎకరాల కంటే తక్కువ ఉంటే వారికీ ఉపాధి హామీ పథకం ద్వారా కూడా ఖర్చు లేకుండా మొక్కలు వేపిస్తారని,ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రైతులలు మీమీ క్లస్టర్ల ఏఈఓ ను సంప్రదిస్తే మీకు అన్ని వివరాలు చెపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కుమార్ రాజా, రైతులు బండారు నాగేశ్వరావు, ఆచం నాగేశ్వరావు, ఇతర రైతులు ఉన్నారు.

# మమతకు నివాళులర్పించిన నాయకులు

కారేపల్లి జూన్: 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని అప్పయిగూడెం పంచాయితీ కి చెందిన కాంగ్రెస్ నాయకులు పులసం భద్రయ్య సతీమణి పులసం మమత(42) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ అజ్మీర అరుణ, నాయకులు అజ్మీర విరన్న, సొసైటీ డైరెక్టర్ బాణోత్ హిరలాల్ లు మమత పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ అంతక్రియలకు 5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో నాయకులు అజ్మీర బిచ్చ, మాజీ ఎంపీటీసీ వాంకుడొత్ సుక్య, భూక్యా రాంకి, నందియా నాయక్,దరావత్ దేవీలాల్,గుగులోత్ మోహన్,రమేష్ , వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య ,కృష్ణ, నాగేంద్రబాబు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వైద్యాధికారికి హెల్త్‌వర్కర్ల సమ్మెనోటీస్



కారేపల్లి జూన్ 27 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మిక చట్టాలను పునరుద్ధించాలని డిమాండ్ చేస్తూ జ్యూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గంటున్నట్లు ఆశా వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లి మండల వైద్యాదికారి డాక్టర్ బీ.సురేష్‌కు సమ్మెనోటీస్ అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకరావటంతో కార్మికులకు ఉద్యోగ భద్రత కరువుతుందని, పని గంటలు పెరిగి వెట్టి ముందుకు వస్తుందన్నారు. స్కీమ్ వర్కర్లు అయిన ఆశాలకు స్థిరమైన కనీస వేతనం నిర్ణయించకుండా మోసం చేస్తుందన్నారు.దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయటం ద్వారా కార్మిక శక్తి చాటుదామన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు ఎల్లెబోయిన రాధ, మండల అధ్యక్షకార్యదర్శులు వాంకుడోత్ కమల, జంగ కళ్యాణి, నాయకురాళ్లు సీహెచ్.పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# వరి వెదజల్లు సాగుతో ప్రయోజనాలు అనేకం

**ఖర్చు తక్కువ... దిగుబడి ఎక్కువ..**

**. నారుమడి పెంచే ఖర్చు లేదు..**

**నాటు వేయాల్సిన అవసరం లేదు..**

. కామేపల్లి, జూన్ 27 ప్రభాత వార్త :

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామం లో రైతులకు పొలాలలో నేరుగా వరి వెదజ ల్లు సాగు విధానం పై మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి క్షేత్రస్థాయిలో శుక్రవారం అవగాహన కల్పించారు.ద మ్ము చేయకుండా నేరుగా విత్తే వరి సాగు విధానం పై పలు సూచనలు చేశారు.తొలకరి వర్షాలతో మొలకెత్తిన గత సీజ న్ వరి విత్తనాలను భూమిలో దుక్కి చేసుకోవాలని,సరైన దుక్కులు చేసుకొని ఎకరాకు 10 నుంచి 12 కిలోల విత్తనా లు చల్లుకోవాలని,విత్తిన 48 గంటల లోపు పెండి మిథాలిన్ 1.2 లీటర్ల కలుపు మందును 200 లీ.నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని కోరారు.సాధార ణంగా వానకాలం వర్షాలు వరి పంటకు సరిపోతాయి కానీ వారం రోజులు కన్నా ఎక్కువ ఉంటే నీటి తడులు ఇవ్వాల్సి ఉంటుందని,కలుపు 2 నుంచి 4 ఆకు దశలో ఉన్నప్పుడు ట్రయాఫోమెన్+ ఇథాక్సి సల్ఫోరాన్ 90 గ్రాములు లేదా పెనాక్సులం + సైహలోఫాస్ బ్యూటైల్ 800 మిల్లీలీటర్లు ఎకరాకు పిచికారి చేసుకోవా లని సూచించారు.పిలక దశ నుంచి పొట్ట దశ వరకు ఒక ఇంచు పూర్తి గింజ గట్టి పడే వరకు రెండు ఇంచుల నీరు నిలువ కట్టాలని అన్నారు.ఈ విధానం వల్ల ప్రయోజనాలు అనేకం ఉన్నాయని తెలిపారు. వానాకాలం వర్షాలను సద్విని యోగం చేసుకుని సకాలంలో వరి ని విత్తుకోవడం ద్వారా యాసంగిలో ఆరుతడుల పంటలు సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని,



నారుమడి పెంచే ఖర్చు లేదు,నాటు వేయవలసిన అవసరం లేదు,సగానికి సగం ఖర్చులు కూడా తగ్గించవచ్చు అన్నారు.తద్వారా ఎకరాలకు 7 వేల రూపాయల వరకు ఆదాఅవు తుందని,నేరుగా విత్తు కున్న ప్పుడు వరి వారం నుంచి 10 రోజులు ముందుగా కోతకు వస్తుందని అన్నారు.ఈ పద్ధతి కాలువలు చెరువులు కింద సాగుకు అత్యంత అనుకూలం గా ఉంటాయని ఏవో తారా దేవి వివరించారు.ఈ కార్యక్ర మంలో రైతులు కొరివి మోహ న్ రావు,నల్లమోతు రవి,దిరి శాల జనార్ధన్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొ న్నారు.

# పాము కాటుకు యువకుడు మృతి..

.దుమ్ముగూడెం ప్రభాతవార్త

మండల పరిధిలోని అడవిరామవరం గ్రామానికి చెందిన మడివి హరీష్ 28 సంవత్సరాలు అనే యువకుడు పాము కాటు గురై మృతి చెందాడు మృతుడు హరీష్ ఆదివారం సాయంత్రం పొలం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు పాము కాటు వేసింది దీంతో పొలం నుండి ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులు తెలిపాడు కుటుంబ సభ్యులు హరీష్ ను వైద్య చికిత్స నిమిత్తం దుమ్ముగూడెం పిహెచ్సికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు దీంతో ఆ కుటుంబంతో పాటు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి..



# విజయవంతంగా ఉద్యోగ మేళా

తల్లాడ, జూన్ 27, ప్రభాతవార్త






తల్లాడ మండలం కొడవటిమెట్ట క్రీస్తు జ్యోతి జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైంది. ముఖ్య అతిధిగా మేత్రాసన పీఠాధిపతులు సగిలి ప్రకాష్ బిషప్ హాజరయ్యారు. జాబ్ మేళా నిర్వాహకులు రెవ. ఫాదర్ జస్టిన్, కళాశాల ప్రిన్సిపాల్ రెవ. ఫాదర్ కె. థోమస్, ఇతర గురువులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 1700 మంది విద్యార్థినీ విద్యార్థులు మేళాలో పాల్గొనగా హైద్రాబాద్ నుండి 27 కంపెనీలు ప్రతినిధులుగా విచ్చేశారు. వీరిలో 800 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది. అభ్యర్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించారు.

# రుద్రాక్షిపల్లెలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో "పొలం బాట"

*సత్తుపల్లి జూన్ 27 ప్రభాతవార్త :*

సత్తుపల్లి మండలం రుద్రాక్షి పల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఏడిఈ ప్రసాద్ బాబు, గంగారం ఏఈ కావ్య ఆధ్వర్యంలో శుక్రవారం పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో రైతులతో కలిసి విద్యుత్ సరఫరాకు సంబంధించి అడగడం, రైతులకు విద్యుత్ వినియోగంలో పాటించవలసిన జాగ్రత్తలతో పాటు కెపాసిటర్ల వాడకంపై కూడా రైతులకు అధికారులు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే విద్యుత్ శాఖ సిబ్బంది రైతులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలో ఏదైనా సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి



తీసుకురావాలని ఏడిఈ ప్రసాద్ బాబు, ఏఈ కావ్యాలురైతులకు సూచించారు. ఈ పొలం బాట కార్యక్రమంలో రైతులతోపాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన బేగ్‌ను సన్మానించిన స్నేహితులు

*సత్తుపల్లి జూన్ 27 ప్రభాతవార్త :*



ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎం కమల్ షా బేగ్ ను ఉన్నతాధికారులు ఎస్సైగా పదోన్నతి కల్పించారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్



ఎస్ఐగా పదోన్నతి పై వచ్చి కమల్షా బేగ్ విధుల్లో జాయిన్ అయ్యారు. కమల్షా బేగ్ విధి నిర్వహణ లో మంచి అధికారిగా ఉన్నతాధికారుల్లో గుర్తింపు పొంది కానిస్టేబుల్ దగ్గర నుంచి ఎస్ఐ స్థాయి వరకు పదోన్నతులు పొందిన కమల్షాబేగును 1986 డిగ్రీ బ్యాచ్ కి చెందిన స్నేహితులు శుక్రవారం సత్తుపల్లిలోని కొత్తూరు రాజా స్వగృహంలో సమావేశమై బేగును శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో కొత్తూరు రాజా, నున్న సత్యనారాయణ, నడిపల్లి శ్రీనివాసరావు, సత్తిరాజు, రమేషు, ప్రసాదు, రవి మోహన్, నాగరాజు, మోహన్ రావు, తుమ్మూరు సత్యనారాయణ రెడ్డి చక్రపు త్రిమూర్తులు హాజరైన వారిలో ఉన్నారు.

# నూత్నసంగా బాధ్యతలు స్వీకరణ

*పెనుబల్లి, జూన్ 27 ప్రభాతవార్త:*

108,102 సేవల ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం పెనుబల్లి సీ హెచ్ సీ వైద్యశాలను సందర్శించి 108, 102 మరియు నూతనంగా ఆవిష్కరించబడిన నియోనేటల్ అంబులెన్స్ సేవలు అందులో ఉన్న పరికరాలు , మానిటర్, వెంటిలేటర్, సిరింజ్ పంపు, ఇంకుబేటర్ గురించి హాస్పటల్ సిబ్బందికి వివరించడం జరిగినది. ప్రసవానంతరం నవజాత శిశువుల్లో వచ్చే వివిధ అనారోగ్య సమస్యలను నివారించుటకు నవజాత శిశు సంరక్షణ కేంద్రం అంబులెన్స్‌ని, (8341800799) ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా అన్ని ప్రాథమిక కేంద్రాలలో, సిహెచ్ సీ ల్లో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయటం జరిగినది. ఈ ప్రోగ్రాంలో జిల్లా మానేజర్ దుర్గా ప్రసాద్ నియోనాటల్ సిబ్బంది శ్రీనివాస్, సీతారాం,రమేష్, సైదా సూపరిండెంట్ డా కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా :స్రవంతి, హెడ్ నర్సు సుధారాణి, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ కార్మికులకు ఏఐటియూసి అండగా ఉంటుంది

*కల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త*

మున్సిపల్ కార్మికులకు ఏఐటియూసి అండగా ఉంటుందని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అన్నారు. శుక్రవారం ఏఐటియూసి జిల్లా అధ్యక్షుల వేము రాంబాబు అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయితీతో పాటు పలు గ్రామపంచాయితీలలో పనిచేసే గ్రామ పంచాయితీ సిబ్బందిని మున్సిపల్‌లో విలీనం చేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్మికులకు ఎల్లవేళలా ఏఐటియూసి అండగా ఉంటుందన్నారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు ఏఐటియూసి కండువా కప్పి సంఘంలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దామాల దయాకర్, ఒడల కృష్ణ, చింతపల్లి శ్రీనివాసరావు, చెరసాని గోపయ్య, లక్ష్మయ్య, గొల్లమండల యశోద, మోదుగు సీతమ్మ, దామాల చిన్న ముసలయ్య, అజ్మీర రాంబాబు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి ఇంటెన్స్ ఫైర్ టిబి ముక్త భారత్ అభియాన్

*కల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త*




కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామపంచాయితీ కార్యాలయంలో క్షయ జాతీయ నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ టిబి వ్యాధి లక్షణాలు గురించి వివరిస్తూ శరీరంలో ఏ అవయవానికి వచ్చే అవకాశం ఉందని కుప్లంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ప్రభుత్వ డాక్టర్ విశ్వాస్, సూపర్‌వైజర్ టివి. సురేష్, హెల్త్ సూపర్‌వైజర్ రామారావు, గ్రామ సెక్రటరీ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు కేసర మోహన్‌రెడ్డి, పరిమి భరత్, ఎఎన్ఎంలు సుశీల, పద్మ, ఆశా వర్కర్లు కోట కామేశ్వరి, కె. ప్రభావతి, రామ తులశి, ఏ. వెంకట నర్సమ్మ, కె. సునీత తదితరులు పాల్గొన్నారు.




# సత్తుపల్లిలో 29న ఉచిత మెగా వైద్య శిబిరం...

**- ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ శివాజీ**

*సత్తుపల్లి జూన్ 27 ప్రభాతవార్త :*



ఇండియన్ మెడికల్ అసోసియేషన్, డాక్టర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించ తలపెట్టినట్లు ఐఎంఏ అధ్యక్షుడు సత్యవతి కంటి వైద్యశాల అధినేత డాక్టర్ కట్టా శివాజీ శనివారం పత్రికలకు తెలిపారు. జులై 1 డాక్టర్స్ డే సందర్భంగా ఆదివారం సత్తుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, సత్తుపల్లి డాక్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ లు తో పాటు ప్రముఖులు హాజరవుతున్నారని డాక్టర్ శివాజీ తెలిపారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవుతున్న ఈ ఉచిత వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, హస్తమాలజీ, డెర్మటాలజీ, డెంటిస్టు, ఈ ఎన్ టి తదితర వాటికి సేవలందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోనే ప్రజలందరూ వినియోగించుకోవాలని డాక్టర్ శివాజీ కోరుతున్నారు.

# వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయాలి: దండు

*సత్తుపల్లి జూన్ 27 ప్రభాతవార్త:*



వ్యవసాయ కూలీలు తమ సమస్యలు కోసం మధ్యాహ్నం భోజనం వర్కర్లు సమస్యలపరిష్కారం కోసం వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ శుక్రవారం పత్రికల ద్వారా డిమాండ్ చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యవసర సరుకులు ధరలు పెరగటంతో సామాన్యులు బ్రతుకు దుర్భరంగా మారిందని ధరల తగ్గించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు.వ్యవసాయ కూలీలకు ఇచ్చే ఇందిర ఆత్మీయ భరోసా 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జులై 4వ తేదీన కొణిజర్లలో జరుగుతాయని ఈ మహాసభలో వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ నాయకులు తాటి వీరభద్రం,ఆధార్ పరస రాజు కుమారి, పాలకుర్తి వీరయ్య,రాజశేఖర్, తాటి చిన్న వీరభద్రం,తాటి రాజమ్మ, కలపాల వెంకటేశ్వరావు, సి సిద్దెనపల్లి రాంబాబు,మడకం భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్**

**నేలకొండపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం నేలకొండపల్లి నందు టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ సమావేశం అధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చకపోవడంతో నీటి మూటలుగానే మిగిలాయని విమర్శించారు. పిఆర్సి నివేదికను తెప్పించుకుని 2023 జూలై 1 నుండి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు, డిఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ, యుఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సమ్మెకాలపు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. గురుకులాల పని వేళలు శాస్త్రీయంగా నిర్ణయించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అనుకూలంగా మార్చాలని కోరారు. బడ్జెట్ లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని, ఎన్ఈపి2020 ని రద్దు చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ, కేజీ తరగతులు ప్రవేశపెట్టి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కోరారు. 50 పైబడి విద్యార్థులు ఉన్నచోట తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను అమలు చేయాలని చెప్పారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం ఇదేవిధంగా ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తే ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతం పెంచుటకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున కృషిచేయాలని, బాధ్యతగా పనిచేసి విద్యారంగాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. జిల్లాలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, కుటుంబ సర్వే పైకం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కట్టా పద్మ, రావెళ్ల అరవింద్ కుమార్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ్యోతి, తొర్తి గురవయ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.






# ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

**- నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ వెల్లడి**

**- సీసీ కెమెరాలు ఏర్పాటుకు విరాళం అందజేత**

**నేలకొండపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:**



ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ వెల్లడించారు. శుక్రవారం చెన్నారం గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడానికి గాను అదే గ్రామానికి చెంది నవ్రజావేదిక డైలి పేపర్ సిఇఓ గంజికుంట్ల వెంకన్న రూ.25 వేల రూపాయలను విరాళం గా నేలకొండపల్లి ఎస్సై పి. సంతోష్ కు అందజేశారు. విరాళం అందజేసిన గంజికుంట్ల వెంకన్నను నెలకొండపల్లి ఎస్సై పి. సంతోష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించి, సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై పి.సంతోష్ మాట్లాడుతూ సిసి కెమెరాలు గ్రామంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అపరిచితుల కదలికలను గుర్తించడానికి దోహదపడతాయన్నారు. ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సిసి కెమెరాలను ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. చాలా నేరాల్లో నింధితులు దోషులుగా రుజువు కావడానికి సీసీ కెమెరాల సాక్ష్యం ఎంతగానో ఉపయోగపడిందన్నారు.. సీసీ కెమెరాల వల్ల నేరాలు జరుగకుండా నియత్రించినట్లయితే ఇంకా ప్రజలు అప్రమత్తంగా ఉండడానికి ఉపకరిస్తుంధన్నారు ప్రజల పోలీసుల మధ్య సమన్వయంతో నేరాలు సాధ్యపడుతుందని ఆయన చెప్పారు. సీసీ కెమెరాల సాక్ష్యం కోర్టులో చాలా ముఖ్యమని నింధితులు తప్పించుకునే అవకాశం ఉండదని చెప్పారు. ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించినట్లు ఆయన తెలియజేసారు. 24 గంటలు 365 రోజులు నిర్విరామంగా నిరంతరాయంగా సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా గంజికుంట్ల వెంకన్న ను ఎస్సై సంతోష్ తో పాటు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎస్కే ఖాసీం, చింతనిప్పు సైదులు, మాజీ సర్పంచ్ ఎస్కే మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల జీవితాలను నిర్వీర్యం చేసే నాలుగు లేబరు కోడ్స్‌ను రద్దు చేయాలి

**- జులై 9 జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి**

**- సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు**

**నేలకొండపల్లి జూన్ 27 ప్రభాతవార్త :**

కార్మికుల జీవితాలను, వారి భవిష్యత్తును నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు బి కోటేశ్వరి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న జాతీయ కార్మిక సంఘాలు, స్కీం వర్కర్స్, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల తహసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు కు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు సమ్మె నోటీసు అందించి సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని విమర్శించారు. అనేక ఏళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను హక్కులను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు కార్మికుల జీవితాలను ఫణంగా



పెట్టిందని వారు చెప్పారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో కార్మికుల పని గంటల విధానాన్ని 8 గంటల నుండి 10 గంటల వరకు పెంచి శ్రమదోపిడి చేస్తున్నారన్నారు. దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నిరంకుశ విధానాలను నిరసిస్తూ జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు, కూలీలు, రైతులు అన్ని వర్గాల ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చెరుకు శ్రీను, చల్లగుండ్ల నాగయ్య, బి ఆంజనేయులు, ప్రకాష్ బాబు, బొడ్డు పుల్లయ్య, స్టాలిన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలపరిధిలోని పలు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే విస్తృత పర్యటన...

**తిరుమలాయపాలెం, జూన్ 27(ప్రభాతవార్త) :**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ముందుగా కాకరవాయి గ్రామ మాజీ సర్పంచ్ వీరబోయిన మోనిక,శ్రీనివాస్ మేనకోడలు,మేనల్లుడి నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై వారిని ఆశీర్వదించారు. అనంతరం మెడిదేపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపినారు. అనంత జల్లేపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన పుల్లూరి అజయ్ పార్థివదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను



ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించిన అనంతరం, మేకల తండ గ్రామంలో మాజీ సర్పంచ్ బోడ హైమావతి, భర్త, కుమారుని పై పలువురు దుండగులు దాడి చేసిన విషయం తెలుసుకోనీ వారింటికి వెళ్లి ఘటనకు గల కారణాలను తెలుసుకొని, వారిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని,ఎల్లప్పుడూ మీకు పార్టీ, కార్యకర్తలు, నేను అండగా ఉంటామన్నారు. చివరగా ఏలువారిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి, సతీమణి ఆరోగ్య సమస్యల రీత్యా చికిత్స పొందిన అనంతరం వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుందని తెలిసి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి,మాజీ ఎంపిపి ఆల్దాసు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లు దేవారం దేవేందర్ రెడ్డి, బండ్ల సురేష్, మంచా నాయక్, ధరావత్ శ్రీను నాయకులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, మద్దిరెడ్డి లచ్చిరెడ్డి, మల్లారెడ్డి, ఉపేందర్ రెడ్డి, సంకీర్తరెడ్డి, ఎస్కే చందు తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్‌జిఓ రాష్ట్ర కార్యదర్శిగా జమ్మి జైపాల్

**తిరుమలాయపాలెం, జూన్ 27 (ప్రభాతవార్త):**

శుక్రవారం హైదరాబాద్ నాంపల్లిలో టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన,తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం సీనియర్ నాయకులు జెడ్.ఎస్ జయపాల్, విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ లను రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకొని కార్యదర్శి పదవుల్లో నియమించారు. గతంలో వీరు ఖమ్మం జిల్లా కార్యవర్గంలో కీలక బాధ్యతలు నిర్వహించినారు. ఈ పదవుల్లో వీరు మూడు సంవత్సరాలు కొనసాగుతామని తెలిపారు. కార్యవర్గంలో పదవులు రావడంపై తిరుమలాయపాలెంలోని పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.




# ఇందిరమ్మ ఇళ్ల నిరుపేద లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందిస్తాం

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**మారుమూల గ్రామాల అభివృద్ధికి మరింత కృషి**

**పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**చర్ల ,జూన్ 27,(ప్రభాతవార్త)**

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇది ప్రజా ప్రభుత్వం అని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లబ్ధిదారులు ఎవరైనా నిరుపేదలు ఉంటే వారు మండల అధికారుల దృష్టికి తీసుకుని వస్తే డిఆర్ డిప ద్వారా నిరుపేలకు ఆర్థిక సాయం అందిస్తామని తిరిగి ప్రభుత్వం ఇచ్చే నగదును జమ చేసుకోవడం జరుగుతుందని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం చర్ల మండల కేంద్రంలో అమె పర్యటించారు.మొదట రైస్ పేట ఏరియాలో నూతనంగా నిర్మించిన చింతా ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించారు అక్కడ నుండి లక్ష్మీ కాలనీ నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం రైతువేదికలో జరిగిన ఇందిరమ్మ లబ్ధిదారుల పట్టాల పంపిణీలో పాల్గొని లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేసారు.అనంతరం అమె ప్రసంగించారు.ఇందిరమ్మ లబ్దిదారులు మద్యవర్తిలను నమ్మి మోసపొవద్దని చర్ల వెంకటాపురం మండలాల్లోని అనేక గ్రామాలు అభివృద్ధి చాలా వెనుబడి ఉన్నాయని ఇక్కడ ఇంకా పూరి గుడిసెలో నివసిస్తున్నారని ఇక మన ప్రభుత్వం లో ఇళ్ల లేని వాళ్ల అంటు ఉండమని మూరుమూల గ్రామాల అభివృద్ధికి మరింత కృషిచేస్తామని అన్నారు.త్రాగునీరు విద్యా వైద్యం వంటి మోళిక వసతుల కల్పనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.త్రాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మెడికుంట ప్రాజెక్ట్ నిర్మాణానికి కృషిచేస్తామని అన్నారు.అనంతరం ఎంపి పొరిక బలరామ్ నాయక్ మట్లాడుతూ ఏజన్సీ ప్రాంత అభివృద్ధి కి ఎంతో కృషిచేసామని ఈ ప్రాంతంపై తనకు పూర్తి అవగాహన ఉందని త్వరలో ఈ ప్రాంతంలో మరోసారి పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని అన్నారు.ఎంఎల్ ఏ వెంకట్రావు మాట్లాడుతూ చర్లలో సిహెచ్ సీ నూతన భవణం మంజురైందని త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు.నియోజకవర్గం లో సుమారు 3500 ఇళ్లు మంజూరు అయ్యాయని సీతక్కతన నియోజకవర్గానికి అదనంగా వెయ్యి ఇళ్ల మంజూరు కృషిచెయ్యాలని అన్నారు. మంత్రి పర్యటన సందర్భంగా ఎటువంటి అలజడులు అస్కారం లేకుండా సిఐ రాజువర్మ ఎస్.ఐ లు నర్సిరెడ్డి కేశవ్ ల అధ్వర్యంలో పకడ్భందిగా బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్ పి సిఈవో నాగలక్షి ఆర్.డివో దామోదర్ రావు తహసీల్దారు శ్రీనివాసరావు ఎంపిడివో ఈదయ్య ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కేటాయించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్‌ల నిర్వహణ**

**ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు చెల్లించాలి**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సమీక్షించిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం, జూన్ 27, ప్రభాత వార్త :**

పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా మండలాల వారీగా ఎక్కడి నుంచి ఇసుక తీసుకోవాలో ప్రభుత్వం నిర్ణయించి ఇసుక రీచ్ లను కేటాయించిందని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా ఇసుక తరలించే పాయింట్ అందుబాటులో ఉంటే ఆ వివరాలను తహసిల్దార్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హౌజింగ్ శాఖ ఏఇ నుంచి ఏ సమయంలో ఎన్ని ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందో వివరాలతో లేఖ అందించాలని అన్నారు. ఏఇ అందించిన లేఖ ఆధారంగా తహసిల్దార్ కూపన్ జారీ చేస్తారని, కూపన్ తో 3 రోజులలో సంబంధిత మండలానికి కేటాయించిన ఇసుక రీచ్ నుంచి ఇసుక తెచ్చుకోవాల్సి ఉంటుందని, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంటాయని, స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ లు నిర్వహిస్తున్నామని, ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు తహసిల్దార్ కార్యాలయం వద్ద చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. 200 రూపాయలలో సగం వంద రూపాయలు మహిళా సంఘాలకు, 50 రూపాయలు స్థానిక గ్రామ పంచాయతీలకు, 50 రూపాయలు గ్రామీణ అభివృద్ధి శాఖకు వెళ్తాయని అన్నారు. ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక రీచ్ ల నుండి ఇసుక తరలించాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కేటాయింపుపై అధికారులకు ఉన్న పలు సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు.విపత్తు నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏర్పాటుకు చర్యలు:విపత్తు నిర్వహణ కోసం అవసరమైన పరికరాలు అందుబాటులో పెట్టెందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ అన్నారు. టార్చ్ లైట్, లైఫ్ జాకెట్, స్పీకర్ మైక్ సెట్స్, బోట్లు, జిప్ కవర్, గజ ఈతగాళ్ళకు ఎంత వరకు అందుబాటులో ఉన్నాయో పరిశీలించాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మండల స్థాయిలో విపత్తు నిర్వహణ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఆపద మిత్ర, గజ ఈతగాళ్ళతో రెగ్యులర్ గా టచ్ లో ఉండాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 24 సభ్యులతో కూడిన ఎన్.డి.ఆర్.ఎఫ్, 24 సభ్యులతో కూడిన ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను స్టేషన్ చేసి పెట్టామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా మైనింగ్ అధికారి సాయినాథ్, ఆర్డీవోలు నరసింహా రావు, ఎల్. రాజేందర్,డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, హౌజింగ్ ఏఇ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఎంబీసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జ్యోతి**

**ఖమ్మం, జూన్ 27, ప్రభాత వార్త :**

జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఆసక్తి , అర్హత గల ఎంబీసి నిరుద్యోగ యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమం (4) రోజుల పాటు హైదరాబాద్ లో అందించడం జరుగు తుందని, శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజన సదుపాయం, ట్రావెలింగ్ అలవెన్సు, వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు 21 నుంచి 30 సంవత్సరాల వరకు వయస్సు ఉండాలని, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలని, ఎంబిసి 36 కులాల వారికి మాత్రమే ఈ శిక్షణా కార్యక్రమం ఇవ్వనున్నట్లు, వీరి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల వరకు ఉండాలని అన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూలై 12 లోపు tgobmms.cgg.gov. వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ఫారానికి ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, విద్యార్హత సర్టిఫికెట్లను జత చేసి ఖమ్మం కలెక్టరేట్ లో ఉన్న బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జూలై 14 లోపు సమర్పించాలని, నిరుద్యోగ ఎంబీసీ యువతీ, యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


## విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఏన్కూర్, ఖమ్మం అర్బన్, కల్లూరు రూరల్

భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి, ఇల్లందు రూరల్, సుజాతనగర్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364